స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 130 | సోమవారం, సెప్టెంబర్ 28, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 130 | MONDAY, SEPTEMBER 28, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## యువతలో సేవా భావం పెంపొందాలి

- వాసవి క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం
- ప్రాంతీయ సదస్సు అవార్డుల ప్రధానోత్సవంలో మాజీ మంత్రి హరీశ్‌రావు
- సేవ చేసిన వారిని గుర్తించడం కూడా గొప్ప సేవేనని వ్యాఖ్య
- సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచన మరింత గొప్పదని అభిప్రాయం

2 లో..






## యుఎల్‌సి దరఖాస్తులకు మోక్షం

- అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం నిర్ణయం
- అర్హత ఉన్న స్థలాల క్రమబద్ధీరణకు ఆదేశాలు
- అర్జీలు త్వరితగతిన పరిశీలన..
- 22ఎ సమస్యల పరిష్కారానికి ఫాస్ట్‌ట్రాక్
- సర్కార్ ఆదేశాలు..
- వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 27 (వార్త వేదిక సూర్య):

ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. యూఎల్‌సీ కింద పాక్షికంగా క్రమబద్ధీకరించిన, క్రమబద్ధీకరించని కాలనీలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని పొంగులేటి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆదివారం ఆయన విలేకరులకు వెల్లడించారు. గతంలో జారీ చేసిన జీఓ నం.455, 456, 747, 92 కింద వచ్చిన పెండింగ్ యూఎల్‌సీ దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించే విధంగా ఆదివారం మెమోనం. 48062/ యూఎల్‌సీ/ఏ1/2026-1 జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. అర్హత కలిగిన కేసుల్లో నిబంధనల ప్రకారం అవసరమైన ప్రక్రియలు పూర్తిచేసి క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. యూఎల్‌సీ కింద పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం 2016లోనే జీఓ జారీ చేసినప్పటికీ, దాన్ని అమలు చేయలేదని పొంగులేటి తెలిపారు. ఫలితంగా పదేళ్లుగా వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోయాయన్నారు. దాంతో ప్రజలు భూములపై హక్కులు, లావాదేవీల విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సహచర మంత్రులతో చర్చించి 22ఏ సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామన్నారు. సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. ఆ తర్వాత జీఓ118కు అనుగుణంగా మెమో జారీ, ఆ వెంటనే జీఓ76కు అనుగుణంగా మెమో ఇచ్చామన్నారు. 22ఏలో ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మిగతా 2లో..

## బీఎల్‌ఏలే పార్టీకి మూలస్తంభాలు

- నాగులవంచలో బీఎల్‌ఏల ఆత్మీయ సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపు
- నవంబర్ 19న 'ఇందిరమ్మ ధీమా' ప్రారంభం
- రూ.10 లక్షలకు పెంచిన ఆరోగ్యశ్రీ పరిమితి



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 27 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బూత్ లెవెల్ ఏజెంట్లే పార్టీకి నిజమైన మూలస్తంభాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ బీఎల్‌ఏల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. చింతకాని మండలంలోని బీఎల్‌ఏల పనితీరు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తోందని భట్టి ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీని కన్నతల్లిలా భావించి పనిచేస్తున్న కార్యకర్తల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చి ప్రజా పాలనకు మంచి పేరు తీసుకురావాల్సిన బాధ్యత బీఎల్‌ఏలపై ఉందన్నారు. మధిర నియోజకవర్గం గత పదేళ్లలో అభివృద్ధి పరంగా వెనుకబడిందని, ఇప్పుడు ఆ లోటును భర్తీ చేసేందుకు వేగంగా పనులు చేపడుతున్నామని భట్టి తెలిపారు. రాబోయే రెండేళ్లలో పాఠశాలలు, రహదారులు, ఆసుపత్రులు సహా పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ప్రజలు గర్వపడే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 1.06 కోట్ల కుటుంబాలకు నెలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయక సంఘాల రుణాల పునరుద్ధరణ, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని వివరించారు. పేదల వైద్య భద్రత కోసం రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించే 'ఇందిరమ్మ ధీమా' పథకాన్ని నవంబర్ 19న ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు భరోసా కలుగుతుందని మిగతా 2లో..



## మన్మోహన్ పేరుతో యూనివర్సిటీ పెట్టాం

- ఈ సారి వచ్చినప్పుడు కొత్తగూడెంలోని మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్స్ వర్సిటీని చూడండి
- ఎక్స్‌లో రాజ్‌దీప్ సర్దేశాయి ట్వీట్‌కు సీఎం రేవంత్ రీ ట్వీట్
- నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబరు 27 (వార్త వేదిక సూర్య):

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణపై ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయి, సీఎం రేవంత్‌రెడ్డి మధ్యన ఎక్స్‌లో ట్వీట్-రీట్వీట్‌లు సాగాయి. శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మన్మోహన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఆ విషయాన్ని రాజ్‌దీప్ సర్దేశాయి ఎక్స్‌లో పేర్కొంటూ.. మన్మోహన్ జయంతి సందర్భంగా ఆయన్ను గుర్తించడం సంతోషమేనని, అయినప్పటికీ ఆయన పేరుతో యూనివర్సిటీ లేదా కళాశాల ప్రారంభిస్తే బాగుండేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ ఎక్స్ ఖాతాకు ట్యాగ్ చేశారు. దీనిపై సీఎం మిగతా 2లో..

## మేడిగడ్డకు పూర్తిస్థాయి డయాఫ్రమ్ వాల్

- పునాదుల రక్షణకు బ్యారేజీ పొడవునా..
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో దిగువన కోతపడకుండా స్టిల్లింగ్ బేసిన్ల బలోపేతం
- అవసరమైన చోట పునర్నిర్మాణం
- ప్రస్తుతానికివి నిపుణుల ప్రతిపాదనలే..
- రెండు, మూడు వారాల్లో తుది డిజైన్
- వచ్చే ఖరీఫ్ నాటికి పునరుద్ధరణ
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్, సెప్టెంబరు 27 (వార్త వేదిక సూర్య):

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ బ్యారేజీ పునాదులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించేందుకు డయాఫ్రమ్ వాల్ నిర్మించాల్సి రావచ్చని భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల దిగువన ఉన్న స్టిల్లింగ్ బేసిన్లను బలోపేతం చేసి, మరింత పొడిగించాల్సిన అవసరం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారని తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్.. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ, గోదావరి జలాల వినియోగంపై కీలక వివరాలు వెల్లడించారు. మేడిగడ్డ బ్యారేజీ పునాదుల కింద నుంచి నీటి లీకేజీని నియంత్రించి, పునాదులకు దీర్ఘకాలిక భద్రత కల్పించేందుకు బ్యారేజీ వెడల్పున డయాఫ్రమ్ వాల్ నిర్మించే ప్రతిపాదన మిగతా 2లో..



## సైబర్ వలలో వైద్యుడు

### రూ.14.6 కోట్లకు టోకరా!

- పెట్టుబడి పేరిట కిలాడీ లేడి మాయ మాటలు
- ఫేస్‌బుక్ నుంచి టెలిగ్రామ్‌లోకి పిలిచి చాటింగ్
- నమ్మిన వైద్యుడు.. నకిలీ యాప్‌లో ట్రేడింగ్
- విత్‌డ్రా సమయంలో బయటపడ్డ మోసం

హైదరాబాద్, సెప్టెంబరు 27 (వార్త వేదిక సూర్య):

ఫేస్‌బుక్‌లో పరిచయమైన గుర్తు తెలియని మహిళ మాయ మాటలు నమ్మిన ఓ వైద్యుడు ఏకంగా రూ.14.61కోట్లు పోగొట్టుకున్నాడు. ఆ మహిళ చాటింగ్‌లో విసిరిన వలపు వలలో పడిన ఆ వైద్యుడు.. ఆమె సూచించిన నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లో రూ.కోట్లు డిపాజిట్ చేసి మొత్తానికి మోసపోయాడు. నెల రోజుల వ్యవధిలోనే ఆ మహిళ సదరు మిగతా 2లో..

## 8వేల ఎకరాల భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- నేతన్నలు, రైతులు, విద్యార్థుల సమస్యలపై సమాధానం కోరిన కేటీఆర్
- హామీల అమలుకు స్పష్టమైన తేదీలు ప్రకటించాలని విజ్ఞప్తి
- సిరిసిల్ల అభివృద్ధిపై ప్రభుత్వం వివరాలు వెల్లడించాలని డిమాండ్

సిరిసిల్ల, సెప్టెంబర్ 27 (వార్త వేదిక సూర్య):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పలు అంశాలపై స్పందించారు. ముఖ్యమంత్రి హోదాలో జిల్లాకు వస్తున్న సందర్భంగా రాజకీయ విమర్శలకు బదులుగా ప్రజల సమస్యలపై సమాధానాలు చెప్పాలని కోరారు. సిరిసిల్ల అభివృద్ధి, భూముల వివాదాలు, నేత కార్మికుల సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, అందులో 2,400 ఎకరాలు తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని కేటీఆర్ కోరారు. ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబరు, ఎవరి పేరుపై ఎంత భూమి ఉందో ప్రజలకు తెలియజేస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మిగతా 2లో..





## విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి
- ఎస్టీయూటీఎస్ 80 వసంతాల వైభవోత్సవం
- నాగోల్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ సంఘం వేడుకలు
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (వార్త వేదిక సూర్య):

నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో నిర్వహించిన స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్టీయూటీఎస్) 80 వసంతాల వైభవోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ సంఘం ఎనిమిది దశాబ్దాల ప్రస్థానాన్ని అభినందించారు. మిగతా 2లో..



## బ్యాంకుల సమ్మె వాయిదా

- ఐబీఏతో చర్చల తర్వాత యూఎఫ్‌బీయూ ప్రకటన
- 5 రోజుల పని విధానంపై చర్చించేందుకు కమిటీ
- అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం గుర్తిస్తాం
- అక్టోబరు 2న 'నో యూపీఐ డే' రిటైల్ చెల్లింపులకు అవరోధం

2 లో..

www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 130 సోమవారం 28 సెప్టెంబర్, 2026

## యూఎల్‌సీ దరఖాస్తులకు మోక్షం

(మొదటి పేజీ తరువాయి)

డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశామని పొంగులేటి పేర్కొన్నారు. ఇప్పుడు యూఎల్‌సీ దరఖాస్తుల పరిష్కారానికి ఉత్తర్వులు ఇచ్చామని, మిగిలిన సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపుతామని వివరించారు.

## బీఎల్‌ఏలే పార్టీకి మూలస్తంభాలు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. విద్యారంగంలో ఫీజు రీయింబ ర్స్‌మెంట్ బకాయిలను చెల్లించి నేరుగా విద్యా ర్థుల ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నామని భట్టి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఉచిత అల్పాహా రం, పాలు, రాగిజావ అందిస్తున్నామని చెప్పా రు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆధునిక వసతులతో విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్న ట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ పరిశీలకుడు దుద్దిళ్ల శ్రీను బాబు, డీసీసీ అధ్య క్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన్మోహన్ పేరుతో యూనివర్సిటీ పెట్టాం

(మొదటి పేజీ తరువాయి)

స్పందిస్తూ.. తాము ఇప్పటికే రాష్ట్రంలో 2025 డిసెంబరు 2న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో ప్రారంభించామని తెలిపారు. ఎర్త్ సైన్స్, మైనింగ్, పర్యావరణ రంగంలో విద్యార్థులకు యూజీ, పీజీ కోర్సులు అందించే దేశంలోనే తొలి యూనివర్సిటీ ఇదేనని పేర్కొన్నారు. మీరు ఈ సారి తెలంగాణకు వచ్చినప్పుడు ఈ యూనివర్సిటీని సందర్శించాలని ఆహ్వానిస్తూ.. రాజ్‌దీప్ ట్వీట్‌కు సీఎం రేవంత్ రీ ట్వీట్ చేశారు.

### నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీ వెళ్లనున్నారు. సోమ, మంగళవారాల్లో అక్కడ పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొనున్నారు. సోమవారం సీఎం పలువురు కేంద్రమంత్రులను కలిసే అవకాశముందని సమాచారం. అలాగే అసోంకు చెందిన ఓ టీవీ, పత్రికా సంస్థ నిర్వహించే కార్యక్రమానికి హాజరవ్వనున్నట్టు తెలిసింది. 'ఓట్ చోరీ' అంశంపై కాంగ్రెస్ మంగళవారం నిర్వహించే ప్రత్యేక సీడబ్ల్యూసీ సమావేశంలో సీఎం పాల్గొననున్నారు. మంగళవారం సాయంత్రం లేదా బుధవారం ఆయన హైదరాబాద్‌కు చేరుకోనున్నారని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి.

## విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం

(మొదటి పేజీ తరువాయి)

విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన బోధన అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విద్యా రంగంలో సంస్కరణలు విజయవంతం కావాలంటే ఉపాధ్యాయుల సహకారం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని, వారి సేవలు సమాజ పురోగతికి పునాది వంటివని కొనియాడారు. విద్యా ప్రమాణాల పెంపులో ఉపాధ్యాయులు ముందుండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచేందుకు అందరూ సమష్టిగా పనిచేయాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఆధునిక విద్యా విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయాలని అన్నారు. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా కృషి చేయాలని సూచించారు. ఎస్టీయూటీఎస్ సభ్యులు ప్రభుత్వ విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. విద్యా రంగంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఉపాధ్యాయ సంఘాలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు, సభ్యులు, విద్యావేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘం 80 ఏళ్ల ప్రస్థానాన్ని స్మరించుకుంటూ పలువురు ప్రసంగించారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా రంగ అభివృద్ధిపై చర్చించారు.

# మేడిగడ్డకు పూర్తిస్థాయి డయాఫ్రమ్ వాల్

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలనలో ఉందని తెలిపారు. ఇక మూడు బ్యారేజీల వద్ద వరద నీటి వేగాన్ని అదుపు చేసేందుకు, బ్యారేజీల దిగువన కోత ఏర్పడకుండా ఉండేందుకు.. ప్రస్తుతమున్న స్టిల్లింగ్ బేసిన్లను పొడిగించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఇవి సాంకేతిక పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలు మాత్రమేనని స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ సూచించిన మట్టి, కాంక్రీట్, పునాదులకు సంబంధించిన పరీక్షలు దాదాపు పూర్తయ్యాయని.. పరీక్షల ఫలితాలను డిజైన్ సంస్థలు పరిశీలించి, ప్రతి బ్యారేజీ వద్ద చేపట్టాల్సిన నిర్మాణ పనులను ఖరారు చేస్తాయని ఉత్తమ్ తెలిపారు. రెండు, మూడు వారాల్లో తుది డిజైన్ సిద్ధమయ్యే అవకాశం ఉందన్నారు. నవంబర్‌లో లేదా ఆలస్యమైతే డిసెంబర్‌లో పునరుద్ధరణ పనులు ప్రారంభించి.. వచ్చే వానాకాలానికి (2027జూన్ నాటికి) పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. కొత్త నిర్మాణాన్ని చేపట్టడం కంటే దెబ్బతిన్న బ్యారేజీలకు మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావడం సాంకేతికంగా క్లిష్టమైన ప్రక్రియ అని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్ర విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మూడు బ్యారేజీల పునరుద్ధరణకు ప్రభుత్వం సిద్ధమైందని, అవసరమైన చోట పునర్నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ విషయంలో తమకు ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు లేవని స్పష్టం చేశారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ పరిష్కారాలతో మూడు బ్యారేజీలను పూర్తిస్థాయి వినియోగంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గినప్పటికీ 2025-26లో తెలంగాణ రికార్డు స్థాయిలో 340 టీఎంసీల గోదావరి జలాలను వినియోగించుకుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒకే సంవత్సరంలో ఈస్థాయిలో గోదావరి జలాలను వినియోగించుకోవడం ఇదే తొలిసారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏ ఒక్క ఏడాది కూడా ఇంత భారీగా గోదావరి నీటిని వినియోగించ లేకపోయిందని విమర్శించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను రైతుల అవసరాలను మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న నీటి సమస్యకు ఎల్‌నినో ఒక్కటే కారణం కాదని.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న లోపభూయిష్టమైన నిర్ణయాలతోనూ సమస్య నెలకొందని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టును నిర్మించి ఉంటే 165 టీఎంసీల ప్రాణహిత జలాలను వినియోగించుకునే అవకాశం ఉండేదని స్పష్టం చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టును పూర్తి చేయకుండా మేడిగడ్డకు మార్చారని.. అక్కడ నిర్మించిన బ్యారేజీల్లో తీవ్రమైన నిర్మాణ లోపాలు బయటపడ్డాయని పేర్కొన్నారు.

### బీజేపీ ఓట్లచోరీకి పాల్పడుతోంది

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, ఓట్ల చోరీకి పాల్పడుతోందని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయని ఎప్పటి నుంచో రాహుల్ గాంధీ చెబుతున్న విషయాలు ఇప్పుడు బహిర్గతం అయ్యాయన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆదివారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నేరేడుచర్ల, మఠంపల్లి మండలాల్లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. నేరేడుచర్లలోజరిగిన సభలో మాట్లాడారు. 'సర్'లో అక్రమాలు జరిగాయని, ఎన్నికల కమిషనర్లు పక్షపాతంతో వ్యవహరించారని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల సందేహాలకు ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ కృషి చేస్తోందన్నారు.

# 8 వేల ఎకరాల భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణల్లో నిజం ఉంటే ఆధారాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని, లేకపోతే సిరిసిల్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ అన్నారు. భూ రికార్డుల ప్రక్షాళన సమయంలో రైతుల అభ్యర్థనల మేరకు మాత్రమే రికార్డులు సవరించామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో జిల్లాలో జరిగిన భూ పంపిణీ వివరాలను కూడా వెల్లడించారు. సిరిసిల్ల నేత కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకం, పాఠశాల దుస్తులు, కేసీఆర్ కిట్, పండుగ కానుకలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్ల ద్వారా ఉపాధి కల్పించిందని కేటీఆర్ తెలిపారు. దీంతో మరమగ్గాల పరిశ్రమ బలోపేతమై వేలాది కుటుంబాలకు ఉపాధి లభించిందని పేర్కొన్నారు. వస్త్రోత్పత్తి రంగంలో సిరిసిల్ల ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి నేత కార్మికుల ఉపాధిపై ప్రభావం చూపిందని కేటీఆర్ ఆరోపించారు. పెండింగ్ బకాయిల చెల్లింపులు, నూలు రాయితీ, వస్త్ర పరిశ్రమకు అవసరమైన ముడి సరుకు సరఫరాపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. నేత కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నేతన్నలు, రైతులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని కేటీఆర్ కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కాలపట్టిక ప్రకటించాలని, సిరిసిల్ల అభివృద్ధిపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ముందుంచిన వాగ్దానాల అమలుపై ప్రభుత్వం జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు.

# బ్యాంకుల సమ్మె వాయిదా



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సోమవారం నుంచి మూడు రోజుల పాటు (సెప్టెంబర్ 28-30) నిర్వహించాల్సిన బ్యాంకు ఉద్యోగుల సమ్మె చివరి నిమిషాల్లో వాయిదా పడింది. ఆదివారం రాత్రి ఈ విషయాన్ని యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రకటించింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్(ఐబీఏ-బ్యాంకుల యాజమాన్యాల ప్రతినిధి సంస్థ)తో జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. దీంతో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల శాఖలు యాథావిధిగా పనిచేయనున్నాయి. వారంలో ఐదు రోజుల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని, మరికొన్ని కీలక డిమాండ్లతో యూఎఫ్‌బీయూ మూడు రోజుల సమ్మెను తలపెట్టింది. ఉద్యోగులపై పని భారం అధికంగా ఉన్నందున వారంలో సోమవారం నుంచి శుక్రవారం వరకే పనిదినాలు ఉండాలని బ్యాంకు ఉద్యోగులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి నెలా రెండవ, నాల్గవ శనివారాలు బ్యాంకు ఉద్యోగులకు సెలవులుగా ఉన్నాయి. అదే మాదిరి మిగిలిన అన్ని శనివారాలను సెలవుగా ప్రకటించడంపై చర్చించేందుకు ఐబీఏ, యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు యూఎఫ్‌బీయూ ప్రకటించింది. "ఈ కమిటీ అన్ని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తుంది. భాగస్వాములు అందరితో చర్చించి.. కస్టమర్లు సహా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని గుర్తిస్తుంది" అని యూఎఫ్‌బీయూ తన ప్రకటనలో పేర్కొంది. స్కేల్ 4, అంతకుమించిన అధికారులకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకానికి (పీఎల్ఐ) సంబంధించి పథకంలోనూ సవరణలపై ఐబీఏతో చర్చలు ప్రారంభిస్తామని తెలిపింది. మిగిలిన పెండింగ్ అంశాలపైనా ఇరువర్గాలు సత్వర పరిష్కారం కోసం చర్చిస్తాయని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత సమ్మెను వాయిదా వేస్తున్నట్టు తెలిపింది. కాగా, సమ్మె ప్రభావం ప్రజలపై భారీగా పడకుండా కేంద్రం చొరవతో ఆదివారం కూడా బ్యాంకులు పనిచేయడం విశేషం.

### అక్టోబర్ 2న యూపీఐ బంద్!

అక్టోబర్ 2న షాపుల్లో యూపీఐ చెల్లింపులు నిలిచిపోనున్నాయి. ఎందుకంటే 'ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్'(ఏఐఎంఆర్ఏ) అక్టోబర్ 2ను 'నో యూపీఐ డే'గా ప్రకటించింది. అంటే ఆ రోజున దేశవ్యాప్తంగా మొబైల్ ఫోన్ల రిటైల్ స్టోర్లలో యూపీఐ చెల్లింపులను అనుమతించరు. ఏఐఎంఆర్ఏకి ఇతర రిటైల్ వర్తక సంఘాలు కూడా కొన్ని మద్దతు ప్రకటించాయి. రూ.2,000కు మించిన మర్చంట్ యూపీఐ(వర్తకులకు చేసే) చెల్లింపులపై 0.4శాతం ఎండీఆర్‌ను(మర్చంట్ డిస్కౌంట్ రేటు) కేంద్రం ఇటీవలే ప్రకటించడం గమనార్హం. అక్టోబర్ 15 నుంచి ఇది అమల్లోకి రానుంది. దీనిని వ్యతిరేకిస్తూ ఏఐఎంఆర్ఏ ఈ నిరసనకు దిగింది. అక్టోబర్ 2న రిటైలర్లు తమ దుకాణాల్లోని యూపీఐ క్యూఆర్ కోడ్స్‌పై నల్లటి వస్త్రం కప్పి నిరసన తెలియజేయనున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- పటాన్‌చెరులో జర్నలిస్టు యూనియన్‌ల నూతన కార్యవర్గాల ఏకగ్రీవ ఎన్నిక
- టీయూడబ్ల్యూజే-హెచ్ 143 అధ్యక్షుడిగా ధూళిపాళ్ల రాఘవరెడ్డి..
- ప్రధాన కార్యదర్శిగా అంతారం మహేష్‌గౌడ్
- తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడిగా గోకర్ శేఖర్‌గౌడ్
- ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ
- ఐదు మండలాల జర్నలిస్టుల సమష్టి నిర్ణయం






**పటాన్‌చెరు ప్రతినిధి, సెప్టెంబర్ 27 (వార్త వేదిక సూర్య):**

జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణకు పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టులు మరో అడుగు ముందుకేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల, అమీన్‌పూర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు సమష్టిగా నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే- హెచ్ 143 పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా ధూళిపాళ్ల రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంతారం మహేష్‌గౌడ్ ఎన్నిక కాగా.. తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గోకర్ శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన జర్నలిస్టులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవులను అలంకారప్రాయంగా కాకుండా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, అవసరమైన సందర్భాల్లో రాష్ట్ర, జిల్లా కమిటీల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల వృత్తిపర మైన సమస్యలు, హక్కుల పరిరక్షణ, సంక్షేమ అంశాల్లో అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, వృత్తిలో ఎదురయ్యే సమస్యలపై సమష్టిగా స్పందిస్తామని తెలిపారు. ప్రతి జర్నలిస్టు భాగస్వామ్యంతో యూనియన్ లను మరింత పటిష్టంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ నాయకులకు, జిల్లా కమిటీ నాయకులకు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ జర్నలిస్టుల కోసం నిరంతరం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఐదు ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు నూతన కార్యవర్గాలకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను సమష్టిగా పరిష్కరించేం దుకు నూతన నాయకత్వం కృషి చేయాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో జిన్నారం, గుమ్మడిదల, అమీన్‌పూర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ వలలో వైద్యుడు

(మొదటి పేజీ తరువాయి)

వైద్యుడిని బురిడీ కొట్టించగా.. సైబర్ నేరగాళ్లు ఓ వ్యక్తి వద్ద కొల్లగొట్టిన పెద్ద మొత్తం ఇదే కావడం గమనార్హం. బాధిత వైద్యుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడంతో ఈ భారీ సైబర్ మోసం బయటకొచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్, ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన ఓ దంత వైద్యుడి(44)కి ఈ ఏడాది ఆగస్టు 27న ఫేస్‌బుక్‌లో ఓ మహిళతో పరిచయమైంది. చెన్నైకి చెందిన తన పేరు మోనికా మాధవ్ అని మాటలు కలిపిన ఆమె.. మరింత పరిచయం పెంచుకునేందుకు టెలిగ్రామ్‌కు ఆహ్వానించింది. టెలిగ్రామ్‌లో మాట్లాడుతూ.. తనకు గతంలోనే పెళ్లయిందని విడాకుల కోసం ప్రయత్నిస్తున్నానని త్వరలోనే మంజూరు అవుతాయని చెప్పి వైద్యుడికి వలపు వల విసిరింది. ప్రస్తుతం తానో ట్రేడర్‌నని, రోజుకు రూ.4 లక్షల నుంచి రూ.5లక్షల వరకు సంపాదిస్తున్నానని చెప్పింది. తనతో కలిసి ట్రేడింగ్ చేస్తే చాలా లాభాలు చూపిస్తానని ఆశ పెట్టింది. మోనిక మాయమాటలు నమ్మిన వైద్యుడు ఆమె ప్రతిపాదనకు అంగీకరించాడు. దీంతో సెప్టెంబరు 3న ఆమె చెప్పిన ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లో రూ.30లక్షలు పెట్టుబడి పెట్టగా.. రూ.8.6 లక్షలు లాభం వచ్చినట్టు చూపింది. దాంట్లో నుంచి వైద్యుడు రూ.85,000 విత్ డ్రా చేసుకున్నాడు. దీంతో మోనికను వైద్యుడు మరింత నమ్మాడు. అనంతరం ఇద్దరం కలిసి రూ.10 కోట్లు పెట్టుబడిగా పెడదామని ప్రతిపాదన పెడితే వైద్యుడు దానికి సిద్ధమయ్యాడు. తన వద్ద ఉన్న డబ్బుతోపాటు అప్పులు చేసి మరీ విడతల వారీగా రూ.14.51 కోట్లు ఆ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లో డిపాజిట్ చేశాడు. మొత్తం రూ.34 కోట్లు లాభం వచ్చినట్టు ఆ సైట్ చూపెట్టింది. వచ్చిన లాభాలను విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నించగా.. విత్‌డ్రా ఆప్షన్ క్లోజ్ చేశారు. ఇదేమని అడిగితే మోనికా కూడా మాయమైంది. కాంటాక్ట్‌లను బ్లాక్ చేసేసింది. ఆపై, ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లోని కస్టమర్ కేర్‌ను వైద్యుడు సంప్రదించగా... రూ.7.5 కోట్లు పన్ను చెల్లిస్తేనే నగదు విత్ డ్రా అవుతుందని బదులు వచ్చింది. దీంతో మోసపోయానని ఆలస్యంగా అర్థం చేసుకున్న వైద్యుడు పోలీసులను ఆశ్రయించాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## యువతలో సేవా భావం పెంపొందాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (వార్త వేదిక సూర్య):**

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంతీయ సదస్సు అవార్డుల ప్రధానోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. సమాజంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను అవార్డులతో సత్కరించడం అభినందనీయమని ఆయన అన్నారు. సేవ చేసిన వారిని గుర్తించడం కూడా ఒక గొప్ప సేవేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ మంచి పనులు చేసిన వారిని ప్రోత్సహిస్తే మరింత మంది సేవా కార్యక్రమాల వైపు ఆకర్షితులవుతారని అన్నారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో ఇలాంటి గుర్తింపులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న వాసవి క్లబ్‌ను అభినందించారు. వాసవి క్లబ్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, సేవ, సంస్కారం, సామాజిక బాధ్యతల సమ్మేళనంగా నిలిచిన సేవా కుటుంబమని హరీశ్ రావు కొనియాడారు. విద్య, వైద్యం, రక్తదానం, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత వంటి అనేక రంగాల్లో క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయితో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా సేవలు అందిస్తున్నారని అన్నారు. సంపాదించడం గొప్ప విషయమే అయినప్పటికీ, సంపాదించిన దాంట్లో కొంత సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచన మరింత గొప్పదని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి దగ్గర ఎంత సంపద ఉందన్నది కాదు, తన వల్ల ఎంతమంది జీవితాల్లో వెలుగు నిండిందన్నదే అసలు విలువ అని చెప్పారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలే నిజమైన సేవకు నిదర్శనమని పేర్కొన్నారు. అవార్డులు అందుకుంటున్న వారందరికీ అభినందనలు తెలియజేసిన హరీశ్ రావు, ఈ గుర్తింపు వారి సేవలకు ముగింపు కాదని, మరింత గొప్ప సేవలకు ఇది ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. వారి సేవలు మరికొందరికి స్ఫూర్తిగా నిలిచి సమాజంలో సేవా భావాన్ని విస్తరించాలని అన్నారు. మంచి పనులు గొలుసుకట్టుగా విస్తరించి మరింత మందికి ఉపయోగపడాలని కోరారు. యువత సమాజ సేవలో భాగస్వాములు కావాలని హరీశ్ రావు పిలుపునిచ్చారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో పాటు సమాజ బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. విద్య, వైద్యం, మహిళా సాధికారత, యువత ఉపాధి, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో వాసవి క్లబ్ మరిన్ని కార్యక్రమాలు చేపట్టి వేలాది కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వాసవి క్లబ్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు.

## ముందస్తు గుర్తింపుతోనే పూర్తిగా నయం చేయవచ్చు

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (వార్త వేదిక సూర్య):**

రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన అవగాహన ర్యాలీని మంత్రి సీతక్క ప్రారంభించారు. మహిళల్లో ఈ వ్యాధిపై అవగాహన పెరగడం, ముందస్తు నిర్ధారణకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని ఆమె పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మంత్రి తెలిపారు. అందుకే మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవా లని సూచించారు. ఆరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిం చకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. అను మానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు వాటిని చిన్నచూపు చూడకుండా తక్షణమే వైద్య సలహా తీసుకోవడం ఎంతో ముఖ్యమని సీతక్క అన్నారు. సమయానికి చికిత్స ప్రారంభిస్తే వ్యాధిని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. కుటుం బ సభ్యులు కూడా మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. రొమ్ము క్యాన్సర్‌పై అపోహలను తొలగించి సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం అవసరమని మం త్రి అభిప్రాయపడ్డారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల కు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆమె సూచించారు. ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు.



# రంగారెడ్డి

## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

**- టీయూడబ్ల్యూజే హెచ్ -143 -పటాన్ చెరు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కుమార్ సార**

పటాన్చెరు,వార్త వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 27:



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్-143 పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని శనివారం పటాన్‌చెరు పట్టణంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా "నమస్తే తెలంగాణ జర్నలిస్ట్" సాయి కుమార్ సార ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.... తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో పాటు జర్నలిస్టు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, వారి సంక్షేమమే లక్ష్యంగా యూనియన్ అహర్నిశలు పనిచేస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు జర్నలిస్టులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 27(వార్త వేదిక సూర్య)



బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలాని బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ జలవిహార్‌లో తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రజల హక్కుల కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు వక్తలు స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు, . బీసీ రాజాధికార అధ్యక్షులు దాసు సురేష్ టి పి ఎస్ ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు. డబ్ల్యూ డబ్ల్యూ టి సామాజిక అధ్యక్షురాలు.రూప సదాశివ్ గుంటకల్. తెలంగాణ యూత్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, చింతకింది మల్లేష్, మంద మురళి, బొమ్మ నరేందర్, గోలి జనార్ధన్, మరిపల్లి రవి, ఒగ్గు శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్‌తో ఆరోగ్యం.. క్రమశిక్షణతో విజయపథం

**సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 27(వార్త వేదిక సూర్య)



సైక్లింగ్‌తో ఆరోగ్యం.. క్రమశిక్షణతో విజయపథమని బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. అంబర్‌నగర్‌కు చెందిన చిన్నారి అర్జున్ రెడ్డి జాతీయ స్థాయి రోడ్ సైక్లింగ్ పోటీల్లో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించాడు. సెప్టెంబర్ 13, 2026న హైదరాబాద్‌లోని నాగోల్‌లో నిర్వహించిన 1వ క్యాడెట్ నేషనల్ రోడ్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్లో అర్జున్ ఉత్సాహంగా పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆ బాలుడుకి పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ స్థాయి వేదికపై పోటీలో పాల్గొనడం అర్జున్‌లో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని తల్లిదండ్రులు నవీన్--సంగీతా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..చిన్నారులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమయం కేటాయించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వారు సూచించారు. ముఖ్యంగా సైక్లింగ్ వంటి క్రీడలు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడటంతో పాటు పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం మారుతి యువత అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని, సెప్టెంబర్ -27 ( వార్త వేదిక సూర్య )



ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబును కలిసి మంథని ప్రాంతానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంథని ప్రాంత అభివృద్ధి, ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు కు వివరించినట్లు కొత్త శ్రీనివాస్ పేర్కొన్నారు. సమస్యలను సావధానంగా విన్న మంత్రి వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

**- పటాన్‌చెరులో జర్నలిస్టు యూనియన్ ల నూతన కార్యవర్గాల ఏకగ్రీవ ఎన్నిక**
**- టీయూడబ్ల్యూజే- హెచ్ 143 అధ్యక్షుడిగా ధూళిపాళ్ల రాఘవరెడ్డి..**
**- ప్రధాన కార్యదర్శిగా అంతారం మహేష్‌గౌడ్**
**- తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడిగా గోకర్ శేఖర్‌గౌడ్**
**- ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ**
**- ఐదు మండలాల జర్నలిస్టుల సమష్టి నిర్ణయం**



పటాన్‌చెరు ,వార్త వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 27:

జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణకు పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టులు మరో అడుగు ముందుకేశారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల, అమీన్‌పూర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు సమష్టిగా నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే- హెచ్ 143 పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా ధూళిపాళ్ల రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంతారం మహేష్‌గౌడ్ ఎన్నిక కాగా.. తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గోకర్ శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన జర్నలిస్టులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవులను అలంకారప్రాయంగా కాకుండా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, అవసరమైన సందర్భాల్లో రాష్ట్ర, జిల్లా కమిటీల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యలు, హక్కుల పరిరక్షణ, సంక్షేమ అంశాల్లో అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, వృత్తిలో ఎదురయ్యే సమస్యలపై సమష్టిగా స్పందిస్తామని తెలిపారు. ప్రతి జర్నలిస్టు భాగస్వామ్యంతో యూనియన్ లను మరింత పటిష్టంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ నాయకులకు, జిల్లా కమిటీ నాయకులకు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ జర్నలిస్టుల కోసం నిరంతరం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐదు ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు నూతన కార్యవర్గాలకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను సమష్టిగా పరిష్కరించేందుకు నూతన నాయకత్వం కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిన్నారం, గుమ్మడిదల, అమీన్‌పూర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయం



సికింద్రాబాద్, సెప్టెంబర్ 27(వార్త వేదిక సూర్య)

కొండా లక్ష్మణ్ బాపూజి 111వ జయంతి సందర్భంగా ఆదివారం రవీంద్ర భారతిలోని ఘనంగా ఆయనా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ చేనేత అధ్యక్షులు, కొండా లక్ష్మణ్ బాపూజి కమిటి కన్వీనర్ డాక్టర్ చిక్క దేవదాసు, బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని అయినా చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిక్క దేవదాసు మాట్లాడుతూ..తెలంగాణ సమాజం కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాజ అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్ జిఎస్ కల్లేపల్లి రాజు. బీసీ రాజాధికార అధ్యక్షులు దాసు సురేష్ టి పి ఎస్ ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు. డబ్ల్యూ డబ్ల్యూ టి సామాజిక అధ్యక్షురాలు.రూప సదాశివ్ గుంటకల్. తెలంగాణ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ అంబటి శ్రీనివాస్, మంద మురళి, వల్లపు కృష్ణమూర్తి చింతకింది మల్లేష్, మర్పల్లి రవి, ఒగ్గు శ్రీధర్, ఆమంచ రామకృష్ణ అంకం భరత్ మంద ఈశ్వర్ గబ్బెట రాజు ఆమంచ శంకర్, దాస రాజేశ్వర్ బొమ్మ నరేందర్, బొమ్మ శ్రీధర్ బింగి నరసింహ, పెండం మనోహర్, ఇప్పరపల్లి ఆడెపు శ్రీరాములు, బొడ్డు సంతోష్, వల్లపు మురళి కారం పూరి గణేష్, ఆమంచ మార్కండేయ అలగంటి తిరుపతి, చలవేరి రామకృష్ణ వెల్దండ రాము స్వర్గం బాబురావు తౌటం సతీష్ దిండిగళ్ళ శ్రీకాంత్ తిరుమల రవి చింతకింది సాయి కిరణ్ తిరుమల సంతోష్ కర్నాటి ఆనంద్ కుమార్ ఆనందస్ జక్క శ్రీహరి కరుణాకర్ తడక వినోద్ కుమార్ భోగ సంజీవ్ కుమార్ శ్యామల శివకుమార్ పులి శివ శ్రీరామదాసు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పేరుతో మహిళలను మోసం చేసిన దుద్దిళ్ల

**- మానిఫెస్టో అమలు కోసం ప్రజల పక్షాన పోరాటం చేసేది బీఆర్ఎస్సే**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని, సెప్టెంబర్ -27 ( వార్త వేదిక సూర్య )



మానిఫెస్టో రాసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళా లోకాన్ని మోసం చేశాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం మంథని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేను మోసం, దగా అని, వాళ్లు అధికారంలోకి రాకముందు ఒకరకంగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక రకంగా ఉంటారనేది స్పష్టంగా కన్పిస్తోందన్నారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎక్కువగా మోసపోయింది మహిళలు, ఆర్టీసీ ఉద్యోగులు, ఆటో కార్మికులేననే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఆనాడు మానిఫెస్టో కమిటి చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ మానిఫెస్టోలో మహాలక్ష్మి పథకం పెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితమని చెప్పారని, ఈనాడు ఈ పథకాన్ని సక్రమంగా నడిపించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. మహాలక్ష్మి అని గొప్ప పేరు పెట్టి బస్సులను తగ్గించి ఎక్స్‌ప్రెస్‌లను తీసివేసి వాటికి డీలక్స్ అని పేరు రాసి డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారని ఆయన వివరించారు. ఇక డిపో పరిస్థితి చూస్తే చిన్న వర్షం పడినా బురదమయమై నడవలేని పరిస్థితి ఉంటుందన్నారు. బస్టాండ్, డిపో తన తండ్రి తీసుకువచ్చాడని పదే పదే చెప్పే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ వాటి అభివృద్ధి గురంచి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విఫలం అయిందని, ఏదీ అడిగినా మానిఫెస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ దేనికి జవాబు చెప్పదని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లలు, మహిళలు, విద్యార్థుల గురించి ఏనాడు ఆలోచన చేయని దుద్దిళ్ల శ్రీధర్ పోలీస్ పహారాలో ముందు పది, వెనుక పది కార్లతో వచ్చి వెళ్తుంటాడని, ఎవరైనా అడిగితే వాల్లను పోలీసులతో నోరుమూయించి బెదిరింపులకు గురి చేస్తాడని అన్నారు. మానిఫెస్టో రాసి ఇంత పెద్ద మహిళా లోకాన్ని మోసం చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ వెంటనే కళ్లు తెరిచి మహలక్ష్మి పథకం ద్వారా హైదరాబాద్, మియాపూర్ దిల్‌సుఖ్‌నగర్‌కు ఎక్స్‌ప్రెస్‌లు నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రైవర్లు, కండక్టర్లను ఇబ్బంది పెట్టే డీఎంకు పనిస్మెంట్ తప్పదని, ప్రజలకు ఆర్టీసీ బస్సులు లేకుండా చేసి ఇబ్బందిపెడితే సహించేది లేదన్నారు. మానిఫెస్టో అమలు కోసం ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని, మంథని ఎమ్మెల్యే ఇప్పటికైనా హైదరాబాద్, భద్రచలం వరక ఎక్స్‌ప్రెస్‌లు నడింపించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీకి జిల్లా బాలికల జట్టు ఎంపిక

**స్పోర్ట్స్ కోటాలో ఉన్నత ఉద్యోగాలకు అవకాశాలు: బి. శాంతకుమార్**

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 27 (వార్త వేదిక సూర్య ):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో అక్టోబర్ 10 నుంచి 12 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల కబడ్డీ టోర్నీకి మహబూబ్‌నగర్ జిల్లా జట్టును ఆదివారం ఎంపిక చేశారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో జరిగిన ఎంపికల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 150 మందికి పైగా క్రీడాకారిణులు పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా జిల్లా జట్టుకు క్రీడాకారిణులను ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శాంతకుమార్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి పాలమూరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్ మాట్లాడుతూ అశ్వారావుపేటలో జరిగే పోటీల్లో 33 జిల్లాల నుంచి 34 జట్లు పాల్గొంటాయని తెలిపారు. ఈ పోటీలు డే అండ్ నైట్ ఫ్లడ్‌లైట్ల వెలుతురులో నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ముత్యం, ఉమామహేశ్వర్‌రెడ్డి, బాలరాజయ్య, మేరీ పుష్ప, పాపారాయుడు, శ్రీనివాసులు, గణేష్, అకాడమిక్ కోచ్ శివప్రసాద్, పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డా. వై. శ్రీనివాసులు, పీడీలు రజిని, శ్వేత పాల్గొన్నారు.

## కొండ లక్ష్మన్ బాపూజీ 111 వ జయంతి వేడుకలు

మంథని, సెప్టెంబర్ -27 ( వార్త వేదిక సూర్య )

స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ జాతిపిత పద్మశాలి ముద్దుబిడ్డ అయినటువంటి ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి 111 వ జయంతి వేడుకలను మంథని నియోజకవర్గం కాటారం డివిజన్ కేంద్రంలోని గారేపల్లి చౌరస్తాలో గల ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాబూజీ గారి విగ్రహం వద్ద వారి జయంతి వేడుకలు కాటారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కాటారం మండలం పద్మశాలి సంఘం అధ్యక్షుడు దోమల సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించన కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు పులి అశోక్, జిల్లా నాయకులు మాచర్ల రాజేందర్, జయశంకర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత, సంఘ సభ్యులు కొండ వెంకటేశ్వర్లు, వలస వెంకటేశ్వర్లు, పల్నాటి బలరాం, దోమల రాజశేఖర్,ఎలుగం సత్యనారాయణ, ఎలగం రవీందర్, సంగం శ్రీనివాస్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.





## తపాలా ఉద్యోగుల అభ్యున్నతికి కృషి

సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 27:

తపాలా ఉద్యోగుల అభ్యున్నతికి భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎల్లవేళలా అహర్నిశలు కృషి చేస్తుందని తెలంగాణ సర్కిల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని బిఎంఎస్ కార్యాలయంలో యూనియన్ డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ తపాలా ఉద్యోగుల అసోసియేషన్ గ్రూప్ సి సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు శశిధర్ అధ్యక్షత వహించారు. ముఖ్య ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనియన్ గ్రూప్ సి సర్కిల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఆన్లైన్ సభ్యత్వ నమోదు 2.వా కార్యక్రమంలో ప్రతి ఒక్క తపాల ఉద్యోగి చురుకుగా పాల్గొనాలని కోరారు. సంగారెడ్డి డివిజన్ నుండి అత్యధిక సంఖ్యలో తపాలా ఉద్యోగులు భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకునేలా చూడాలన్నారు. సంగారెడ్డి డివిజన్ గ్రూప్ సి డివిజన్ సెక్రెటరీ పరమేశ్వర్ మాట్లాడుతూ సంగారెడ్డి డివిజన్లో భారతీయ తపాలా ఎంప్లాయిస్ అసోసియేషన్ కు తపాలా ఉద్యోగులందరూ సంపూర్ణ మద్దతు నిచ్చి సభ్యత్వం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పరమేశ్వర్, రాజేశ్వర్ శర్మ, మనీష్ కుమార్, శ్యాం , చంద్రశేఖర్ రెడ్డి, రాజేందర్, రేఖా పరమేశ్వర్, మోహన్ దాస్, శ్రీనివాస్, రమేష్ కుమార్, శంకర్, సురేష్, శివ శంకర్ తదితరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## త్వరలో నీ ఫామ్ హౌస్ ముట్టడిస్తాం పుట్ట మధు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు**

మంథని, సెప్టెంబర్ -27 ( వార్త వేదిక సూర్య )



మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో శనివారం రోజున కమాన్పూర్ మాజీ జడ్పిటిసి పుట్ట మధు చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రెస్ మీట్ లో నాయకులు మంథని మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే,మున్సిపల్ చైర్మన్ వోద్నల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న,మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ... రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పైన అనుచిత వైఖ్యాలు చేస్తే సాహించబోమని నువ్వు గత పది సంవత్సరాల కాలంలో ఎంత దోచుకున్నావో ప్రజలందరూ గమనించారు నీకు తగిన బుద్ధి చెప్పారు అయినా కూడా మారకుండా ఇష్టరాజ్యంగా అబద్ధపు ప్రచారాలు చేసుకుంటూ పబ్బం కదుపుతున్నావు.

మా నాయకులు శ్రీధర్ బాబు పైన శ్రీనుబాబు పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక కోస్తామని నాయకులు అన్నారు. నువ్వు ఆర్టీసీ కార్మికులను తప్పుదోవ పట్టించి కార్యక్రమం చేస్తా ఉన్నావు పుట్ట మధు మీ హయాంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే మీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు ఆర్టిసి కార్మికులు దాదాపు 30 మంది అమర్లైనా కూడా మీరు వారికి ఎలాంటి హామీలు ఇవ్వలేదు. మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్టిసి గ్రామ కార్మికులు సమ్మెకు సంబంధించిన నోటీసు ఇవ్వగానే వారిపై సబ్ కమిటీ వేసి వారి యొక్క సమస్యలు విని త్వరలోనే ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేస్తామని వారికి తెలపడం జరిగింది. వారికి కావలసిన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొస్తామని మా నాయకులు శ్రీధర్ బాబు స్వంత ఖర్చులతో పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసి వారి భవిష్యత్తులో అత్యున్నత స్థానంలో ఉండాలనే ఉద్దేశంతో స్టడీ మెటీరియల్ అందజేయడం కోచింగ్ సెంటర్లో అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు,కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తనయుడి చేతిలో తండ్రి హత్య..

**ఆగ్రహంతో రాయితో దాడి..**

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 27 (వార్తా వేదిక సూర్య):



నవాబ్‌పేట మండలం దేపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మద్యం సేవిస్తూ ఎలాంటి పని చేయకుండా కుటుంబ సభ్యులతో తరచూ గొడవ పడుతున్నాడనే కారణంతో కుమారుడు తన తండ్రిపై రాయితో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది.

పోలీసుల వివరాల ప్రకారం.. దేపల్లి గ్రామానికి చెందిన రాపోలు రాములు (56) కొంతకాలంగా మద్యానికి అలవాటుపడి పనులకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నట్లు సమాచారం. మద్యం మత్తులో తరచూ కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాములుకు శ్రీకాంత్ (25), సురేందర్ (22) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీకాంత్ షాద్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు.

శుక్రవారం సాయంత్రం సురేందర్ తన అన్న శ్రీకాంత్‌కు ఫోన్ చేసి తండ్రి మద్యం సేవించి ఇంటి వద్ద గొడవ చేస్తున్నాడని సమాచారం ఇచ్చాడు. దీంతో శ్రీకాంత్ దేపల్లికి చేరుకునే సమయానికి రాములు తన తమ్మునితో గొడవ పడుతున్నట్లు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ సమయంలో సురేందర్ ఆగ్రహానికి గురై రాములును బలంగా నెట్టడంతో ఆయన కిందపడిపోయాడు. అనంతరం సమీపంలో ఉన్న రాయిని తీసుకుని రాములు తలపై, ఎడమ కణత ప్రాంతంలో కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తీవ్ర గాయాలతో రాములు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.

ఘటనను గమనించిన రావుల జోగయ్య, రావుల నర్సిములు అక్కడికి చేరుకుని సురేందర్‌ను అడ్డుకున్నట్లు తెలిపారు. అనంతరం గాయపడిన రాములును ఇంట్లోకి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న పెద్ద కుమారుడు శ్రీకాంత్ షాద్‌నగర్ నుంచి గ్రామానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఫిర్యాదు మేరకు నవాబ్‌పేట ఎస్ఐ నరేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు సురేందర్ పరారీలో ఉండటంతో అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 130
సోమవారం
28 సెప్టెంబర్ 2026



## విజయవాడ రామకృష్ణ మఠంలో త్రీడీ ఆర్ట్ శిక్షణ

మంథని, సెప్టెంబర్ -27 ( వార్త వేదిక సూర్య )

భారతీయ పురాతన కళ అయిన త్రీడి ఆర్ట్ ని దేశమంతా నేర్పించాలనే ఉద్దేశంతో ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్-ఎస్ఆర్ కృష్ణ నిర్వహిస్తున్న త్రీడి శిక్షణ తరగతులకి చాలా మంచి ఆదరణ లభిస్తుంది. విజయవాడలోని రామకృష్ణ మిషన్ స్కూల్ లో శనివారం ఆసక్తి ఉన్న 500 మంది విద్యార్థులకు త్రీడి డ్రాయింగ్ పైన మెలకువలు నేర్పించారు. దానితోపాటుగా మహాభారతంలోని మాయా కొలనును పిల్లల చేత చేయించారు. శ్రీ రామకృష్ణ పరమహంస శ్రీ వివేకానంద కి ఉపదేశం ఇస్తున్నట్టు త్రీడిలో చిత్రీకరించారు. అరుదైన త్రీడీ ఆర్ట్ ను మొదటిసారిగా చూసి చాలా ఆశ్చర్యపోయారు. ఆదివారం నాడు హ్యూమన్ ఎక్సలెన్స్ సెల్ లో కూడా త్రీడి ఆర్ట్ పైన శిక్షణ ఇచ్చారు. పిల్లలకి త్రీడి ఆర్ట్ నేర్పించడం చాలా ఆనందంగా ఉందని, తనకి ఈ అవకాశం ఇచ్చిన ఆశ్రమ గురువు శ్రీ చితికంఠనంద స్వామి గారికి, భరద్వాజ్ స్వామీజీ కి, స్కూలు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు, కోఆర్డినేటర్ జీవన్ లకు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి : ఏర్వ సత్యనారాయణ

### మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా 111వ జయంతి వేడుకలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :



అత్తాపూర్ సర్కిల్ పరిధిలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ భావన రుషి నగర్‌లోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ మాట్లాడుతూ... తెలంగాణ సాధన కోసం, పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సామాజిక అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయక మన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి యాదగిరి, నాయకులు ఉష్కమూరి విజయ్ కుమార్ , దొంత రాజు, బండారి యాదగిరి, బిర్రు రాధాకిషన్, కొంపల్లి జగదీష్, ముంగపాటి విష్ణు, రాపోల్ సత్తయ్య, సామల యాదగిరి, నోముల శేఖర్, కోట శ్యామ్, ఏర్వ కుమారస్వామి, శ్రీరాందాస్ నరేందర్, తిరందాసు ప్రభాకర్, మల్లేష్, పులి లక్ష్మణ్ ప్రసాద్, రెబ ప్రవీణ్, గోంత్యాల శ్రీనివాస్, వాడిగాచర్ల మల్లేష్, దశపతి బిక్షపతి, దశపతి రాజు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :



భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నాయకులు నీరుడు సురేష్ ముదిరాజ్, పూజారి ప్రవీణ్ కురుమ, ప్రవీణ్ నాయక్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, దేశ అభివృద్ధి కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి అందిస్తూ సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## తాళ్లకుంటలో ఘనంగా వరల్డ్ హార్ట్ డే

### గుండెపోటు సమయంలో అత్యవసర చికిత్సపై ప్రజలకు అవగాహన

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :



అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని పెద్ద తాళ్లకుంటలో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా పెద్ద తాళ్లకుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మైత్రి ఆసుపత్రి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో గుండెపోటు సంభవించిన సమయంలో తక్షణమే అందించాల్సిన అత్యవసర చికిత్స, సీపీఆర్ చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మైత్రి ఆసుపత్రి సీనియర్ కార్డియాలజీ వైద్యులు డాక్టర్ సాదిక్ ఆజాం, డాక్టర్ రంగా శ్రీకాంత్ గుండెపోటు లక్షణాలను గుర్తించడం, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీపీఆర్ విధానంపై వివరించారు. అనంతరం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద తాళ్లకుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్ల జంగన్న, ప్రధాన కార్యదర్శి దుర్గా దాస్, మల్లికార్జున్ రెడ్డి, కొండమీది హరినాథ్, వెంకట్ రెడ్డి, రాఘవ రెడ్డితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు కొలను సుభాష్ రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి, సాబాద విజయ్, ధర్మారెడ్డి, పాత్రికేయుడు మ్యాడం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

### ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మంత్రి పదవి రాజీనామా చేసిన త్యాగశీలి

### బీసీ అభివృద్ధి అధికారి రవీందర్



పెద్దపల్లి, సెప్టెంబర్ -27 ( వార్త వేదిక సూర్య )

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా ఇంచార్జి బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో జిల్లా ఇంచార్జి బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జిల్లా ఇంచార్జి బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ మాట్లాడుతూ, నిజాం పరిపాలన నుండి స్వాతంత్రం, దాని తర్వాత కూడా ఒక రూపం ఇవ్వాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని, మన రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు.

మాటలకు మాత్రమే పరిమితం కాకుండా , తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం 1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని,అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని, ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించారని అన్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభ్యులుగా సేవలు అందించారని, మలిదశ ఉద్యమానికి వేదిక అందించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ ఏర్పాటులో కొండా లక్ష్మణ్ బాపూజీ కృషిని గుర్తించి ప్రభుత్వం ఉద్యానవన విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టిందని, అధికారికంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన కీర్తిని , చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు , ఇతర ప్రజా ప్రతినిధులు, పద్మశాలి, బి.సి. కుల భాంధవులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ. ఓ .సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబోడ కాలనీలో ఘనంగా మన్ కీ బాత్ వీక్షణ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :




హైదర్‌గూడ డివిజన్ పరిధిలోని ఎర్రబోడ కాలనీలో బూత్ నంబర్ 214 వద్ద బీజేపీ సీనియర్ నాయకుడు కైల రవీందర్ రెడ్డి నివాసంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మన్ కీ బాత్‌లో నరేంద్ర మోదీ మాట్లాడుతూ దేశ ప్రజల సానుకూల ప్రయత్నాలు, భారతదేశం సాధించిన విజయాలు, దేశ ప్రగతికి సంబంధించిన అంశాలను ప్రజలతో పంచుకున్నారు. 2016 సెప్టెంబర్ 28, 29 తేదీల్లో భారత సైన్యం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్‌కు త్వరలో పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా మోదీ ప్రస్తావించారు. నియంత్రణ రేఖదాటి భారత సైన్యం చేపట్టిన ఈ చర్య ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశ మైందని తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తన వైఖరిని స్పష్టంగా చాటిందని పేర్కొన్నారు. గత పదేళ్లలో బాలాకోట్ వైమానిక దాడి నుంచి ఆపరేషన్ సింధూర్ వరకు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తన వైఖరిని స్పష్టంగా వెల్లడిస్తోందని మోదీ అన్నారు. ఉగ్రవాదానికి దీటైన సమాధానం ఇవ్వాలన్న భారత విధానాన్ని ఆయన వివరించారు. 2008 సెప్టెంబర్ 13న ఢిల్లీలో జరిగిన వరుస పేలుళ్లు, నవంబర్ 26న జరిగిన ముంబై ఉగ్రదాడులను కూడా మోదీ ప్రస్తావించారు. 9/11 ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల కుటుంబాలకు మరోసారి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయ కార్యదర్శి సాబాధ విజయ్ కుమార్, నల్లింగ్ రమేష్, కుక్కునూరి కిరణ్ చారి, కాసోజు మల్లేష్ చారి, ఎల్. వెంకటేష్, సాయితేజ రెడ్డి, కే. హేమంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్ఞాపకాల బడిలో - స్నేహితుల సందడి..!

### -29 ఏళ్ల తర్వాత మళ్లీ ఒక్కచోట చేరిన 1996--97 బ్యాచ్

### -గురువులను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేసిన పూర్వ విద్యార్థులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :



29 ఏళ్ల క్రితం ఒకే తరగతి గదిలో కూర్చొని చదువుకున్న చిన్ననాటి స్నేహితులు ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఒక్కచోట చేరారు. నాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య సందడి చేశారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1996--97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బుద్వేల్‌లోని ఎస్ఎన్ఆర్ బ్యాంకెట్ హాల్‌లో అట్టహాసంగా జరిగింది.?ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాళ్లు ఉమాదేవి, సునీతలను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి, వారి పాదాలకు నమస్కరించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. గురువులను చూడగానే విద్యార్థులంతా ఒక్కసారిగా తమ పాఠశాల రోజుల నాటి మధుర జ్ఞాపకాల్లోకి వెళ్లిపోయారు.

?మరిచిపోలేని అనుభూతి: ఉపాధ్యాయురాళ్లు

ఉపాధ్యాయురాళ్లు ఉమాదేవి, సునీత మాట్లాడుతూ.. తమ వద్ద చదువుకున్న విద్యార్థులంతా 29 ఏళ్ల తర్వాత కూడా అదే ఆత్మీయతతో ఒక్కచోట చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎక్కడున్నా తమను గుర్తుపెట్టుకుని ఇంత ప్రేమతో సత్కరించడం జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు. అప్పట్లో తరగతి గదిలో అల్లరి చేసిన విద్యార్థులు, నేడు సమాజంలో బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఎదిగి తమ ముందుకు రావడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థుల అభివృద్ధే ఉపాధ్యాయులకు నిజమైన గౌరవమని తెలిపారు.

?బాల్యం మళ్లీ గుర్తొచ్చింది: పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాల రోజుల్లో తమకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పిన గురువులను జీవితాంతం మరచిపోలే మన్నారు. ఎన్నేళ్లు గడిచినా బాల్య స్నేహాలు, గురువులతో ఉన్న అనుబంధం చెక్కుచెదరలేదని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం తమకు మళ్లీ బాల్యాన్ని గుర్తుచేసిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 1996--97 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.72 వేలకు వినాయకుడి లడ్డూ ప్రసాదం వేలం.

### అస్ బెస్టాస్ కాలనీలో ఘనంగా వినాయక నవరాత్రి వేడుకలు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27 (వార్త వేదిక సూర్య) :



ఆస్బెస్టాస్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ--నల్ల పోచమ్మ 29వ వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన శ్రీ వినాయక స్వామివారి లడ్డూ ప్రసాదం వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. వేలం పాటలో భక్తులు పోటాపోటీగా పాల్గొనగా, మొదటి లడ్డూ ప్రసాదాన్ని తిరుమల ట్రావెల్స్ అశోక్ రూ.72 వేల ధరకు దక్కించుకున్నారు. అలాగే రెండో లడ్డూ ప్రసాదాన్ని కృష్ణారెడ్డి రూ.41 వేలతో సొంతం చేసుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న భక్తులను నిర్వాహకులు అభినందించారు. వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని, కాలనీవాసులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేలం పాటను విజయవంతం చేశారు.

## మణికొండలో కొత్త రాజకీయ అడుగు.. గులాబీ గూటికి కాంగ్రెస్ నాయకులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :

మణికొండలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. శంషాబాద్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఆదివారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. కాంగ్రెస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు బి. సాయిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీలు బి. రాజు, పాపాలాల్ సింగ్, మణికొండ మాజీ సర్పంచ్‌లు యాలాల నరేష్, బి. జైహింద్ రావు, మాజీ కౌన్సిలర్ యాలాల లావణ్యతో పాటు చిత్తల రాజేందర్ గౌడ్, బి. అజయ్, బి. శ్రీనివాస్, ఎం. రామకృష్ణారెడ్డి, టి. గోవిందు, కాల్వ రమేష్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పుప్పాలగూడ మీదుగా విమానాశ్రయం వరకు మెట్రో రైలు పొడిగింపునకు చర్యలు చేపట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు ముందుకు సాగలేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రజలు విద్యుత్ కోతలు, ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన కోసం గత ప్రభుత్వం రూ.16 వేల కోట్లు కేటాయించడంతో పాటు 32 ఎస్‌టీపీలు నిర్మించిందని కేటీఆర్ తెలిపారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఫార్మాసిటీకి బదులుగా ఫ్యూచర్ సిటీ నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని, అది సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. మణికొండ నాయకుల చేరికతో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు



# నల్లగొండ



## తల్లిదండ్రుల సేవ, నిష్కామ సేవకు పాండురంగ మహత్యం స్ఫూర్తి: ఎస్. వెంకటేష్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో కొలువుదీరిన శ్రీ పాండురంగ రుక్మిణి సమేత దేవాలయంలో స్వామివారి పల్లకి సేవ, కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఆలయ ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, వేద మంత్రోచ్ఛారణల నడుమ పాండురంగ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు..ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, కలియుగంలో భక్తుల కోరికలను తీర్చే ప్రత్యక్ష దైవంగా శ్రీ పాండురంగ స్వామివారిని భక్తులు కొలుస్తారని అన్నారు. తల్లిదండ్రుల సేవను పరమావధిగా భావించిన పుండరీకుడి భక్తికి మెచ్చిన శ్రీకృష్ణ పరమాత్మ ఇటుకపై నిలబడి విఠలుడిగా వెలసిన చరిత్ర పాండురంగ క్షేత్రానికి ఎంతో విశిష్టతను తీసుకువచ్చిందన్నారు. తల్లిదండ్రుల పట్ల భక్తి, సమభావం, నిష్కామ సేవ వంటి గొప్ప సూత్రాలను పాండురంగ మహత్యం మనకు నేర్పుతుందని తెలిపారు. మహారాష్ట్రలోని పండరీపూర్ నుంచి బాబుల్ రెడ్డి నగర్ వరకు విఠల్ నామస్మరణతో పండరీనాథుడిని స్మరించుకోవడం భక్తుల పూర్వజన్మ సుకృతమన్నారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిస్తే కుటుంబాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు చేకూరాలని ఆకాంక్షించారు. బాబుల్ రెడ్డి నగర్ పరిసర ప్రాంతాల ప్రజలపై పాండురంగ రుక్మిణి సమేత స్వామివారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైవర్ల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి : విజయ్ కుమార్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :



డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కాటేదాన్ హనుమాన్ ఆటో స్టాండ్‌తో పాటు వివిధ ఆటో స్టాండ్ల నాయకులు డిమాండ్ చేశారు. డ్రైవర్ల సమస్యలు, వారి కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రమాదాలు, అనారోగ్యం, వృద్ధాప్యం, సహజ మరణం వంటి సందర్భాల్లో డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తెలంగాణలో లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్‌కు రూ.50 లక్షల ప్రభుత్వ బీమా, డ్రైవర్‌తో పాటు కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఆరోగ్య రక్షణ, వైద్య సహాయం కల్పించాలని కోరారు. అలాగే 30--40 ఏళ్ల పాటు డ్రైవర్‌గా పనిచేసి సహజ మరణం పొందిన సందర్భంలో కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు ప్రజా రవాణా, సరుకు రవాణా రంగాల్లో కీలక సేవలు అందిస్తున్నారని, వారి కుటుంబాలకు ప్రభుత్వం భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో డ్రైవర్లను ఏకతాటిపైకి తీసుకువచ్చి, డిమాండ్ల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తా మని తెలిపారు. డ్రైవర్ల సంక్షేమం కోసం త్వరలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో యు. విజయ్ కుమార్, మనోజ్ రెడ్డి, గణేష్ చారి, శంకర్, ఎల్. జగన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఉత్సాహంగా ఉల్లాస్ పరీక్ష: 100 మంది హాజరు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆదివారం నిర్వహించిన ఉల్లాస్ పరీక్ష విజయవంతమైంది. శివరాంపల్లి ప్రైమరీ స్కూల్ తో పాటు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఈ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.?ఈ పరీక్షకు నిరక్షరాస్యులైన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులతో పాటు పలువురు వృద్ధులు, పురుషులు ఉత్సాహంగా హాజరై పరీక్ష రాశారు. మొత్తం 100 మంది అభ్యర్థులు ఈ కేంద్రాల్లో పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు.?డిపిఓ స్వాతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు లక్ష్మణ్, వంశీలతో పాటు రిసోర్స్ పర్సన్లు సమన్వయంతో వ్యవహరించి, పరీక్షల నిర్వహణను విజయవంతం చేశారు. వయోజన విద్యను ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ పరీక్షకు విశేష స్పందన లభించిందని అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

### ఫతేనగర్‌లో ఘనంగా తొలి తరం తెలంగాణ ఉద్యమకారుడి జయంతి వేడుకలు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (వార్త వేదిక సూర్య) :



తెలంగాణ తొలి తరం ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, చేనేత కార్మికుల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఫతేనగర్ డివిజన్ నేతాజీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఫతేనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఫతేనగర్ పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఫతేనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొండ బత్తిని కరుణాకర్, గౌరవ అధ్యక్షుడు కోడెం వెంకట నరసయ్య, ఖజానాదారు మత్స్యగిరి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి కంచి బిక్షపతి, ఉపాధ్యక్షుడు పుట్ట సుకృత్ కుమార్, బెతి యాదగిరి తదితరులు పాల్గొని కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 130
సోమవారం
28 సెప్టెంబర్ 2026

# ఎస్ ఎస్ ఏ సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

సూర్యాపేట బ్యూరో చిలుకూరు సెప్టెంబర్ 27: ( వార్త వేదిక సూర్య )



ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న సి ఆర్ పి కవిత, పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న (పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్) క్రాఫ్ట్ టీచర్ మల్లం ఝాన్సీరాణి లకు సర్వ శిక్ష అభియాన్ సంఘం నాయకులు ఆదివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, పాఠశాలకు విద్యార్థులకు మరిన్ని సేవలు అందించి మన్నలి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో,సి ఆర్ పి విజయనిర్మల, తేజ, స్పందన,పార్ట్ టైం ఇన్ స్టకర్లు పర్వతం శ్రీధర్, రెమిడాల కృష్ణమూర్తి, శ్రీరాముల స్వరూప, మల్లెపంగు శోభన్, పసుపు లేటి నరసింహారావు, వట్టికూటి రాధ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు

దేవరకొండ సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ):-

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 11 గంటలకు అధ్యక్షుడు ఎన్ వి టి గౌరవాధ్యక్షులు కే పంతులాల్ నాయక్ సభ్యులతో, విద్యార్థులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సెప్టెంబరు 26, 1895 న వరంగల్ జిల్లా (ప్రస్తుత జనగామ జిల్లా) లోని కిష్టాపురంలో జన్మించినారని, భుక్తి కోసం, భూమి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం నాటి భూస్వాముల రజాకార్ల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించారని, మహిళా ధైర్యం చట్టాలు, న్యాయస్థానాల ద్వారా పోరాడి గెలిచి తన ఆత్మగౌరవాన్ని చాటుకున్న గొప్ప ప్రజాస్వామిక పోరాట యోధురాలు అని, దేశం కోసం పోరాడిన పోరాట యోధులను మరవరాదని వారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, డి ఎస్ ఏ డాన్స్ మాస్టర్ క్రాంతి పి శ్రీనివాస్, వలమల్ల ఆంజనేయులు, కౌన్సిలర్ సాయి చంద్ర గౌడ్, జె చంద్రయ్య పీడీ , ఇద్దయ్య, రాజేష్ ,రఘు ,వెంకటేష్, సోమన్న ,రాము, రాజు, క్రీడాకారులు కళాకారులు విద్యార్థులు పాల్గొన్నారు

# అస్మిత రగ్బీ బరిలో బాలికల సత్తా

## ఆర్‌సీవో స్వప్న చేతుల మీదుగా అస్మిత రగ్బీ ప్రారంభం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 27 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ పట్టణంలోని డాన్ బోస్కో హైస్కూల్‌లో కేలో ఇండియా అస్మిత రగ్బీ సిటీ టోర్నమెంట్‌కు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ వెల్ఫేర్ ఆర్‌సీవో స్వప్న ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించగా, యు–15 బాలికలు ఉత్సాహంగా బరిలోకి దిగారు. ప్రేరణ స్కూల్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. నల్గొండ జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దాసరి పృథ్వీరాజ్ యాదవ్ అధ్యక్షతన టోర్నమెంట్ నిర్వహించారు. బాలికల్లో రగ్బీ ప్రతిభను గుర్తించి, రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడమే టోర్నమెంట్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌సీవో స్వప్న మాట్లాడుతూ, బాలికలు క్రీడల్లో ముందుకు రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. రగ్బీ కేవలం ఆట మాత్రమే కాదని, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించే గొప్ప వేదిక అని పేర్కొన్నారు. ప్రతి బాలిక తన ప్రతిభను నిరూపించుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఓటమిని చూసి వెనుకడుగు వేయకుండా ప్రతి మ్యాచ్‌ను ఒక కొత్త పాఠంగా తీసుకుని మరింత పట్టుదలతో సాధన చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డాన్ బోస్కో డైరెక్టర్ ఫాదర్ బాలశౌరెడ్డి, ప్రిన్సిపల్ ఫాదర్ ప్రవీణ్ కుమార్, ఎస్‌జీఎఫ్ అండర్–19 కార్యదర్శి కుంభం నర్సిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ముల్కా నాగిరెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ శేషు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి తరుణ్ రెడ్డి, యాదాద్రి జిల్లా కార్యదర్శి రేణుక, టోర్నమెంట్ కో–ఆర్డినేటర్ దేవదాస్, ఫిజియో మౌనిక, రిఫరీలు నిహారిక, చంద్రకళ, ఆకాశ్, రాము, రవి, వినోద్, శ్రీకాంత్, కోచ్‌లు, మేనేజర్లు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పాండిచ్చేరి జాతీయ సదస్సులో అవార్డు ప్రదానం

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ మందా సురేఖ రెడ్డి కి ఇంటర్నేషనల్ యునైటెడ్ నేషన్ పీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో భారత విభూషణ్ అవార్డుతో సత్కారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. పాండిచ్చేరి సిటీలో ఇంటర్నేషనల్ యునైటెడ్ నేషన్స్ పీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన సాంస్కృతిక, సామాజిక సేవ, జానపద రంగాలలో ప్రావీణ్యత కలిగిన 70 మందికి ఈ అవార్డులతో సన్మానించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో ఈ అవార్డుల ప్రధాన ఉత్సవం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న డాక్టర్ మంద సురేఖ రెడ్డి పలు జాతీయ రాష్ట్ర స్థాయిలలో అవార్డులను దక్కించుకున్నారు. చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ప్రేరణ తరగతులు బోధించడం, విద్యార్థులకు మోటివేషన్ క్లాసులతో చైతన్యం నింపడం, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య సంరక్షణ ,కాలుష్య నివారణ ,దేశ వాలి విత్తనాల ప్రాముఖ్యత, కవి సమ్మేళనాల ద్వారా సమాజంలో విపరీత ధోరణులను కళ్ళకు కట్టినట్లుగా వివరించడం, ఆధ్యాత్మిక ప్రవచనాలతో సమాజాన్ని జాగ్రత్తపరచడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ అనేక అవార్డులను పొందిన మందా సురేఖ రెడ్డి పాండిచ్చేరి లో మరో మారు భారత విభూషణ్ అవార్డుతో సత్కారం పొందారు. తనకు ఈ అవార్డు అందించిన సంస్థకు తనను సన్మానించిన పెద్దలు అందరికీ ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఘనంగా నిర్వహణ

సూర్యాపేట బ్యూరో సెప్టెంబర్ 27:( వార్త వేదిక సూర్య)



తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి.

శనివారం ఉదయం 9 గంటలకు కస్తూరిబజార్ లోని అప్పం వీరయ్య మెమోరియల్ పద్మశాలి సంఘ భవనంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కో–ఆపరేటివ్ ఆఫీసర్ కనిగిరి శ్రీరామ్, అప్పం శ్రీనివాసరావు మాట్లాడుతూ... బాపూజీ నిగర్వి, నిజాయితీపరుడని, స్వాతంత్ర ఉద్యమంలో, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో చివరి క్షణం వరకు నిస్వార్థంగా పోరాటం చేసిన మహానాయకుడని కొనియాడారు.

1947 డిసెంబర్ 4న నిజాం నవాబుపై బాంబుల దాడి చేసిన బృందంలో ఉండి జైలు జీవితం గడిపారని, 96 ఏళ్ల వృద్ధాప్యంలో 2011 డిసెంబర్ లో ఢిల్లీ జంతర్ మంతర్ లో ఎముకలు కొరికే చలిలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దీక్ష చేశారని గుర్తు చేశారు. మంత్రి పదవిని తృణప్రాయంగా రాజీనామా చేసిన తొలి తెలంగాణ ఉద్యమకారుడు బాపూజీ అని తెలిపారు.

రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన నాయకులకు ఉచితంగా బెయిల్ ఇప్పించి విడుదల చేయించారని, 2001లో తనకున్న ఏకైక ఇంటిని టీఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు ఉచితంగా ఇచ్చి తాను కిరాయి ఇంట్లో నివసించిన గొప్ప త్యాగశీలి అని, చేనేత కార్మికుల కోసం సహకార సంఘాల ఏర్పాటుకు కృషి చేసిన ఏకైక వ్యక్తి అని ప్రశంసించారు.

బాపూజీ ఆశయ సాధన కోసం సామాజిక తెలంగాణ వచ్చేవరకు పోరాటం చేయాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

వ్యాసరచన పోటీలు – బహుమతుల ప్రదానం:

ఈ సందర్భంగా పద్మశాలి యువసేవ కోఆర్డినేటర్ పున్న వెంకన్న ఆధ్వర్యంలో 8 ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో బాపూజీ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతి స్కూల్ నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారితో పాటు టౌన్ ఫైనల్ లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

టౌన్ ఫైనల్ లో ప్రథమ – బి. రేణు శ్రీ (పీఎం సారీ జడ్.పి.హెచ్.ఎస్), ద్వితీయ – కె. హరిప్రియ (గవర్నమెంట్ నెంబర్ టు స్కూల్), తృతీయ – ఎస్ డి. సబియా (గవర్నమెంట్ నెంబర్ వన్ స్కూల్ ) లు గెలుపొందారు. మొత్తం 24 మంది విద్యార్థులకు రూ.20 వేల నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. అలాగే కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ముగ్గురు పద్మశాలి ఉపాధ్యాయులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గండూరి రమేష్, నాగుల శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ, ఏలే సత్యనారాయణ, దూలం నగేష్, సుదర్శన్, చిలువేరు నరసింహారావు, కడారి బిక్షం, యలగందుల సాయి, కనుకుంట్ల శారదాదేవి, గోడిశాల వెంకటేశ్వర్లు, బాల్నే క్రాంతి, మిరియాల సుధాకర్, కొంగరి ఉపేందర్, చిదిరాల శోభ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర భారత చరిత్రలో వినూత్న పథకం సన్న బియ్యం పథకం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట సెప్టెంబర్ 27 :( వార్త వేదిక సూర్య)

పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం ఎంతో సంతృప్తినిచ్చిందని రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని ఎస్కేఎస్ ఫంక్షన్ హాల్ లో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... స్వతంత్ర భారతదేశ చరిత్రలో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తమ ప్రభుత్వమే. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పథకం లేదు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క తెల్ల రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16,32,810 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, రాష్ట్రంలో మొత్తం 1,06,28,092 రేషన్ కార్డుల ద్వారా 3,42,57,109 మంది ఆహార భద్రత పొందుతున్నారని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 3,72,658 రేషన్ కార్డులు ఉండగా, హుజూర్ నగర్ నియోజకవర్గంలో 1,08,011 కార్డులు ఉన్నాయన్నారు. ఈ రోజు కొత్తగా గరిడేపల్లి మండలంలో 20,258, పాలకీడు మండలంలో 9,095, నేరేడుచర్ల మండలంలో 14,035 రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన దొడ్డుబియ్యం కోళ్ల ఫారాలు, బీర్ల తయారీకి, రైస్ మిల్లర్ల అక్రమాలకు ఉపయోగపడ్డాయని, తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందిస్తోందని అన్నారు. రాష్ట్రంలో 85% మంది జనాభాకు కడుపునిండా అన్నం పెట్టడం సంతృప్తినిచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ... సన్న బియ్యం పథకం, కొత్త రేషన్ కార్డుల పంపిణీని తిరుమలగిరి నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందని, అర్హులై ఉండి కార్డు రానివారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే కార్డులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న, జిల్లా ఎస్పీ కె. నరసింహ, హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, తహసీల్దార్లు సైదులు, వాజిద్, స్రవంతి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి.. మన్ కీ బాత్‌లో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 27 (వార్తా వేదిక సూర్య):



దేవరకద్ర నియోజకవర్గంలోని భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమం, మన్ కీ బాత్ కార్యక్రమాల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పాల్గొన్నారు. ఆమెతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని శివాలయం సమీపంలో ఎంపీ డీకే అరుణ, పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం గోప్లాపూర్ గ్రామంలో మల్లేష్ నివాసంలో ఏర్పాటు చేసిన మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని వీక్షించారు.

ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. విస్తృతంగా మొక్కలు నాటడం వల్ల పచ్చదనం పెరిగి వర్షపాతం సమతుల్యతకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.

మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో పాటు దేశం కోసం సేవ చేస్తున్న పలువురు వ్యక్తుల గురించి వివరించారని నాయకులు తెలిపారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సందేశం అందుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి, భూత్పూర్ మండల అధ్యక్షుడు గూటం శీను, జిల్లా ఉపాధ్యక్షుడు గాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎగని నరసింహులు, సుదర్శన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దాబా శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు మల్లేష్, నారాయణరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ఫారుక్‌తో పాటు జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్

# తైక్వాండో బెల్ట్ గ్రిడింగ్ టెస్ట్ విజయవంతం?

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ గ్రౌండ్లో తైక్వాండో విద్యార్థులకు బెల్ట్ గ్రిడింగ్ టెస్ట్ నిర్వహించారు విద్యార్థులకు పంచెస్ ,కిక్స్ ,పుంసే, వివిధ విభాగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్ట్స్, సర్టిఫికెట్స్ అందజేసి అభినందనలు తెలియజేశారు.ఎల్లో వన్ బెల్ట్ కె.తన్విత మైత్రి, కె.యోగేంద్ర,గ్రీన్ బెల్ట్ జ్ఞానవి, స్వప్న, యోచన,బ్లూ బెల్ట్ మనోజ్ఞ , మనస్విని. విద్యార్థులకు నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ డాక్టర్ తెప్ప శ్రీను, జిల్లా తైక్వాండో జనరల్ సెక్రెటరీ రవికుమార్ జిల్లా ట్రెజరర్ మాస్టర్ స్వాతి వారి చేతుల మీదుగా విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తైక్వాండో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రేబిస్ దినోత్సవం

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 27 ( వార్త వేదిక సూర్య ) :

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక ఆధ్వర్యంలో ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. రేబిస్ వ్యాధికి వ్యాక్సిన్ అభివృద్ధికి మార్గం సుగమం చేసిన ప్రముఖ శాస్త్రవేత్త లూయిా పాశ్చర్ వారి జ్ఞాపకార్థం ఆయన వర్ధంతి రోజైన సెప్టెంబర్ 28న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. రేబిస్‌పై ప్రజల్లో అవగాహన పెంచడం, కుక్కలకు టీకాలు వేయించడం, జంతువుల ద్వారా మనుషులకు వ్యాధి వ్యాప్తిని అరికట్టడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం.

2026 సంవత్సరానికి ప్రపంచ రేబిస్ దినోత్సవం థీమ్ రేబిస్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలు, వైద్య సిబ్బంది, పశువైద్యులు, ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ థీమ్ తెలియజేస్తోంది. ఈ సందర్భంగా పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక మాట్లాడుతూ రేబిస్ ఒక తీవ్రమైన వైరల్ వ్యాధి అని, ముఖ్యంగా సోకిన జంతువుల కాటు లేదా గీతల ద్వారా మనుషులకు వ్యాపిస్తుందని తెలిపారు. కుక్కలు ప్రధాన వ్యాప్తి కారకాలు కాగా, పిల్లులు, కోతులు, గబ్బిలాలు తదితర క్షీరదాల ద్వారా కూడా వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు.

**రేబిస్ వ్యాధి లక్షణాలు**

ప్రారంభ దశలో జ్వరం, తలనొప్పి, నీరసం, శరీర నొప్పులు, అస్వస్థత వంటి లక్షణాలు కనిపించవచ్చని తెలిపారు. వ్యాధి ముదిరినప్పుడు నీటిని మింగడంలో ఇబ్బంది, నీటిని చూసినా లేదా గాలి తగిలినా భయం అసౌకర్యం హైడ్రోఫోబియా ఆందోళన, ప్రవర్తనలో మార్పులు, నాడీ సంబంధిత లక్షణాలు కనిపించవచ్చని వివరించారు. రేబిస్ లక్షణాలు బయటపడిన తర్వాత వ్యాధి అత్యంత ప్రమాదకరంగా మారుతుంది. అందువల్ల కుక్క కాటుపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కుక్క కాటుకు సంబంధించి జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మరియు జిల్లా ఆసుపత్రి నందు రేబిస్ వ్యాక్సిన్ వ్యాధి తీవ్రతను బట్టి ఎన్ని డోసులు అవసరమైతే అన్ని ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు

ముఖ్యంగా కుక్క కరిచిన ప్రదేశంలో దాదాపు 15 నిమిషాల పాటు నీరు పైనుంచి ధారగా పోస్తూ/లేదా నల్ల కింద శుభ్రంగా సబ్బుతో కడగాలని అలాగే గాయానికి ఏ విధమైన కుట్లు వేయడం గానీ పట్టీ కట్టడం గాని పసరు నూనె పసుపు మొదలగు వాటిని గాయం పైన/పూయవద్దని చేయవద్దని మరియు మోటు వైద్యాన్ని ఆకుపసర్లను నమ్మి ప్రాణల మీద తెచ్చుకోవద్దని సూచించారు.

# తెలంగాణకు కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయుడు

## ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 27 (వార్తా వేదిక సూర్య):



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని, సర్వస్వాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నగరంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్ వద్ద నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ఎలాంటి పదవులు, వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా తన శక్తినంతా రాష్ట్ర సాధనకే ధారపోసిన గొప్ప రాజకీయ కర్మశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హరిప్రియ, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, కార్పొరేటర్లు తిరుమల వెంకటేష్, తాహేర్, రామస్వామి, ఎస్సీ సెల్ చైర్మన్ పసుల రాజు, నాయకులు అబ్దుల్ హక్, చందు యాదవ్, తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

# కదం తొక్కిన ప్రజా ఉద్యమం

**డిండి ప్రాజెక్టు రద్దు చేయాలి**

**పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతలతో 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలి: ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**

**పాలమూరు రైతాంగానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలి: ప్రొఫెసర్ హరగోపాల్**

**డిండి కొనసాగితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎడారిగా మారే ప్రమాదం: మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 27 (వార్తా వేదిక సూర్య):

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగానికి సాగునీటి హక్కు కల్పించాలనే డిమాండ్‌తో ప్రజా ఉద్యమం మరోసారి కదం తొక్కింది. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు డిండి ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో ప్రజా పాదయాత్ర నిర్వహించారు. వంగూరు మండలం ఉల్పర గ్రామం నుంచి ఆదివారం ఉదయం ప్రారంభమైన పాదయాత్ర కోనాపూర్ వరకు సాగింది. ఉల్పర, ఖానాపూర్, ఎర్రవల్లి తదితర గ్రామాల రైతులు, యువత, జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో ముందుకు సాగారు.

పాదయాత్రను ప్రముఖ ప్రజా మేధావి ప్రొఫెసర్ హరగోపాల్ ప్రారంభించారు. పాలమూరు రైతాంగానికి సాగునీటి హక్కు సాధించాలనే డిమాండ్‌తో చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రైతులు, యువకులు తమ సమస్యలను వివరిస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు.

**పాలమూరుకు ఇచ్చిన హామీ నిలబెట్టాలి**



కోనాపూర్‌లో నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పాలమూరు రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటి విషయంలో అత్యధికంగా నష్టపోయిన ప్రాంతాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఒకటిగా ఉందని కోదండరాం పేర్కొన్నారు. పాలమూరు రైతాంగానికి సాగునీటి హక్కును కల్పించడంతో పాటు జిల్లాలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రాజెక్టులపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. పాలమూరు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

**అన్యాయంపై ప్రజలు గళమెత్తాలి**

ప్రజా పాదయాత్రను ప్రారంభించిన ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. పాలమూరు ఉమ్మడి జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై ప్రజలు గళం విప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. రైతాంగానికి సాగునీరు అందించడంలో జాప్యం జరగకూడదని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు.

డిండి ప్రాజెక్టు విషయంలో పాలమూరు రైతాంగ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాలమూరు ప్రాంతాన్ని ఎడారిగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తాను భావిస్తున్నట్లు తెలిపారు. రైతాంగం సాగునీటి హక్కు కోసం చేస్తున్న పోరాటానికి ప్రజలు, యువత, అన్ని వర్గాల వారు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

**డిండి రద్దు చేయాల్సిందే**

కోనాపూర్ సభలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. డిండి ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిండి ప్రాజెక్టు కొనసాగితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగ ప్రయోజనాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

పాలమూరు రైతులకు సాగునీరు అందించాల్సిన అవసరం ఉందని, రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకు చేపట్టిన ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. సాగునీటి హక్కు కోసం జరుగుతున్న పోరాటంలో రైతులు, యువత, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.

**గ్రామాల మీదుగా సాగిన పాదయాత్ర**

ఉల్పర నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఖానాపూర్, ఎర్రవల్లి తదితర గ్రామాల మీదుగా కోనాపూర్ వరకు కొనసాగింది. మార్గమధ్యంలో రైతులు, స్థానిక ప్రజలు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. సాగునీటి సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, పాలమూరు రైతాంగ ప్రయోజనాలను పరిరక్షించాలని నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. సాగునీటి విషయంలో పాలమూరు రైతాంగానికి న్యాయం జరిగే వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ పాదయాత్రలో జిల్లా జేఏసీ, నియోజకవర్గాల జేఏసీ నాయకులతో పాటు రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో పాటు రాజేందర్ రెడ్డి, రాఘవాచారి, బెక్కెం జనార్దన్, చెన్న కిష్టయ్య, ఖలీల్, అనీఫ్, వీరబ్రహ్మాచారి, టీజీ శ్రీనివాస్, రవీంద్రనాథ్, మందారం నరసింహులు, నాగిళ్ల వెంకటేష్, సర్పంచ్ తిరుమలయ్య, టీపీఎఫ్ ప్రభాకర్, అడ్వకేట్ మధుసూదన్, ప్రకాష్ గౌడ్, సదానందం గౌడ్, టీఎల్ఎఫ్ జంగయ్య, స్వామి, వేణుగోపాల్ తదితర జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ట్రస్మా ఆధ్వర్యంలో విద్యా సేవారత్న అవార్డు ప్రధానోత్సవం
- ముఖ్య అతిధులు ప్రభుత్వ విప్పు బీర్ల, ఎమ్మెల్యే కుటుంబం




**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), సెప్టెంబర్ 27 వార్తా వేదిక సూర్య :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, దేశభక్తిని నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. స్థానిక సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో ట్రాస్మా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజో త్సవానికి ప్రభుత్వ విప్పు, స్థానిక ఎమ్మెల్యే, తస్మా ట్రస్మా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి ముఖ్య హాజరయ్యారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిలు హాజం ˇయ్యారు. కార్యక్రమానికిముందుగా సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారి చేతుల మీదుగా జిల్లా లోని 17మండలలోని 127 పాఠశాల చెందిన కరస్పా ఒడెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కరించి మెమొ ంటో అందజేసి ప్రశంసా పత్రాన్ని అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా రుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక బోధనా పద్ధతులను అవలంబించి విద్యార్థుల్లో సృజనాత్మ కత, ప్రశ్నించే తత్వం, నైపుణ్యాలను పెంపొం దించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిద ండ్రు లతోపాటు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసర మన్నారు. విద్య, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోందని తెలిపారు.

బడ్జెట్ స్కూల్స్ కరస్పాం డెంట్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్ల పల్లి శ్రీవాణి రవి కుమార్, ఎంఈఓ రంగ రాజన్, ట్రస్మా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, గాదె సోమిరెడ్డి, జిల్లా కోశాధికారి వంగూరి పాం డు, గౌరవ సలహాదారులు మిర్యాల దుర్గ ప్ర సాద్, పట్టణ అధ్యక్షులు కాటా చిన్నప్ప,ప్రధాన కార్య దర్శి యాదయ్య,రంగరావు, భాగ్య లక్ష్మి, మంజుల, అఖిల, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.




# నాలుగు తరాల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం



**చౌటుప్పల్ సెప్టెంబర్ 27 వార్తా వేదిక సూర్య:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తాళసింగారం గ్రామానికి చెందిన కీర్తిశేషులు సువి రాజమ్మ సాయన్న గౌడ్ దంపతుల కు చెందిన కుమారులు మరియు కుమార్తెల కుటుంబ బంధువుల ఆత్మీయ సమ్మేళనం ఈరోజు మల్కాపురం గ్రామంలో ఒక ఫామ్ లో ఘనంగా జరుపుకున్నారు నాలుగు తరాలకు చెందిన సుమారు 200 మంది కుటుంబ సభ్యులు ఒకే ఫ్యామిలీకి చెందిన సుర్వి రాజమ్మ సాయన్న గౌడ్ కుల కుటుంబ సభ్యులు అందరూ ఒకే వేదికపైకేరి వారి యోగక్షేమా తెలుసుకొని కుటుంబ సభ్యుల మధ్య పిల్లలు మరియు పెద్దలు ఆనందోత్సవాల మధ్య ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు నాలుగు తరాల చెందిన కుటుంబ సభ్యులు చెందిన ఒకటే చోట కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మరియు ఇలాంటి ఆత్మీయ కలయికల వల్ల కుటుంబాల మధ్య అనురాగం ఆత్మీయత ఉంటుందని అన్నారు.

# మోత్కూరుకు కోర్టు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే విఫలం



**మోత్కూరు, సెప్టెంబర్ 27 ( వార్తా వేదిక సూర్య );** గుండాల, ఆత్మకూరు ( ఎం) అడ్డగూడూరు మండలాలకు అనుసంధానం ఉన్న మోత్కూరుకు కోర్టు మంజూరు చేయించడంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పూర్తిగా విఫలమైయ్యారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు దాసరి తిరుమలేష్ ఆరోపించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాలుగు మండలాల సంబంధించి 1700 పైగా వివిధ రకాల కేసులు ప్రస్తుతం రామన్నపేట పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. ఒక మినీ కోర్టు ఏర్పాటు కావాలంటే 600 కేసులు ఉంటే ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్ల మోత్కూరుకు కోర్టు మంజూరు కాలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలకు ఏదైనా కేసులు అయినట్లయితే సుమారు 50 కిలోమీటర్ల పైబడిగా ఉన్న రామన్నపేటకు వెళ్లాలంటే సరైన బస్సు సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే పదేపదే మోత్కూరుకు కోర్టు మంజూరు అవుతుందని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 200 కోర్టులు మంజూరు చేసే జాబితాలో మోత్కూరు లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు మోత్కూరుకు కోర్టు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. కోర్టు మంజూరు కానీ యెడల తమ పార్టీ నుండి దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు దాసరి కనకయ్య, కొంపెల్లి నర్సింహ్మా, దాసరి నరేష్, పందుల సురేష్, దాసరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



**మోత్కూరు, సెప్టెంబర్ 27 ( వార్తా వేదిక సూర్య):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కె దశరథ రెడ్డి, కరాటే జూడో వ్యవస్థాపకులు పి బాలరాజు లు అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల బాలికలకు జూడో పోర్టల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కరాటే జూడో నేర్చుకోవడం వలన శారీరక, దారుత్వ క్రమశిక్షణ మంచి ఆరోగ్యంగా ఉంటారన్నారు. సమాజంలో జరుగుతున్న అరాచకాలను ఎదిరించడానికి కరాటే జూడో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ క్రీడలు నేర్చుకోవడం ద్వారా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఇలాంటి మార్షల్ ఆర్ట్స్ ను తప్పకుండా నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కరాటే నేర్చుకొని, సమాజానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాతోపాటు తమ గ్రామానికి మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ జూడో కోచ్ అన్నెపు వెంకట్ , మండల కరాటే కోచ్ లు ఎస్.కే పర్వేజ్,కనుక రాజు ,కే సోమరాజు శ్వేత,బి కార్తీక్, మచ్చేందర్, మత్స్యగిరి, జె వెంకటేష్, రితిక్, సాగర్ నికిత, సుమంత్ ,ఆకాంక్ష స్థానిక జడ్పీహెచ్ఎస్ పి.ఈ.టి వెంకటరమణ గుండాల కేజీబీవీ ఎస్ఓ విజయలక్ష్మి,,పిఈటి జ్ఞానసుందరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ పెన్షనర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



**చౌటుప్పల్ సెప్టెంబర్ 27 వార్తా వేదిక సూర్య:** తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. చౌటుప్పల్ గురుకుల విద్యాలయం పూర్వ ప్రిన్సిపల్ కే. వెంకట నరసయ్య కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా డి సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కే సుబ్బారావు, సంయుక్త కార్యదర్శిగా రమాదేవి, కోశాధికారిగా వీ తిరుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఉపేందర్ రెడ్డి, వెంకటాచారి, కెవిఎన్ ఆచార్య, కే నాగేశ్వరరావు, చంద్రకళ, అంజన్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా కే. రవి చందర్, పి. శ్యాంసుందర్ ఎన్నికయ్యారు.

# యువకులు ఐదు కిలోమీటర్లు నడవాలి





**చౌటుప్పల్ సెప్టెంబర్ 27 వార్తా వేదిక సూర్య:** చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో ఆదివారం గ్రామంలో యువకులందరూ కలసి దబ్బటి రాములు గౌడ్ ఆధ్వర్యంలో యువకులు ఐదు కిలోమీటర్ల మేర పరువు పందెంలో పాల్గొన్నారు. పాల్గొన్న వారందరికీ మెడల్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నేలపట్ల గ్రామ సర్పంచ్ నాగేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి పరుగు పందెం ప్రారంభోత్సవం చేశారు. మాట్లాడుతూ గ్రామంలో యువకులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని మంచి ఆరోగ్య అలవాట్లు కలిగి ఉండాలని గ్రామంలో యువత అందరూ మంచి నడవడికతో మంచి అలవాటతో ఉండాలని అలాగే మంచి శరీర కలిగి ఉండాలని ప్రతి రోజు ఉదయం ఐదు కిలోమీటర్లు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్నం బాలరాజ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఆలేరులో ప్రత్యేక కోతుల పట్టివేత



**ఆలేరు,సెప్టెంబర్ 27 (వార్త వేదిక సూర్య):** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులు మరియు నివాస ప్రాంతాల్లో కోతుల సంచారం అధికమై ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలేరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కోతుల పట్టివేత కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్,శ్రీమతి బీజన బాలమణి బాస్కర్ కోతుల పట్టివేత కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించి, కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, కోతుల పట్టివేత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు .ఆలేర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఇప్పటి వరకు 350కు పైగా కోతులను పట్టుకోవడం జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఆలేర్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బీజన బాలమణి బాస్కర్, మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీమతి పాకాల మౌనిక హరీష్, శ్రీమతి జెట్ట నీరజ సిద్దులు, జుకంటి సంపత్, పురప్రముఖులు మల్లెల శ్రీకాంత్ ,వనరాసి మార్క్, తదితరులు కలిసి పరిశీలించారు.

# భువనగిరిలో ఉచిత క్యాన్సర్, వైద్య పరీక్షల శిబిరం

- ముందస్తు గుర్తింపుతో క్యాన్సర్‌ను నియంత్రించవచ్చు
- తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 27, వార్త వేదిక సూర్య :**

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి, మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో భువనగిరిలో ఉచిత క్యాన్సర్, వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం ఎంతో ముఖ్యమన్నారు. మహిళలు ఉచిత క్యాన్సర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో క్యాన్సర్ స్క్రీనింగ్, 2డీ ఎకోతో పాటు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సలహాలు అందించారు.

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ నాకోటి నాగేష్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పక్కీరు కొండల్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, సెక్రటరీ కడారి రమేష్ బాబు,




ట్రెజరర్ పెండెం వేణుగోపాల్‌తో పాటు పలువురు రోటేరియన్లు పాల్గొన్నారు.

శిబిరానికి ప్రిన్స్ మెడికల్ హాల్ అధినేత జాకీర్ సుమారు రూ.లక్ష విలువైన మందులను ఉచితంగా అందించారు. పక్కీరు కొండల్ రెడ్డి అల్పాహారం, టీ, వివేరా హోటల్ అధినేత సద్ది వెంకట్ రెడ్డి సుమారు రూ.25 వేల విలువైన మధ్యాహ్న భోజనాన్ని అందించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# గాంధీ పార్క్‌లో ఘనంగా కాంగ్రెస్ సేవాదళ్ జెండా ఆవిష్కరణ

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), సెప్టెంబర్ 27 వార్తా వేదిక సూర్య :** స్థానిక గాంధీ పార్క్‌లో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, మహాత్మా గాంధీజీ ఆశయాలు, సేవాదళ్ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ వాజీద్, పీసీసీ జనరల్ సెక్రటరీ పోత్నుక్ కుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జయంగీర్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్, 34 వ వార్డు కౌన్సిలర్ సరిగడ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుబ్బూరి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ మాజీ అధ్యక్షులు సామల రవీందర్, కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ నాయకులు ఆడెపు రాజేశ్వర్, కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ డాకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నజీర్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ రఫీయుద్దీన్ గోరే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడెల్లి రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు అంకం రాజు, బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఉప్పునూతల రాజా శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు క్రమశిక్షణ, సేవా భావంతో ప్రజలకు నిరంతరం



అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు సేవాదళ్ కార్యకర్తలు ముందుండాలని సూచించారు. భువనగిరి నుంచి కాంగ్రెస్ సేవాదళ్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తూ, యువతను మరియు ప్రజలను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కందుల మధు, ఉప్పుల శాంతికుమార్

- 19 మంది సభ్యులతో నూతన జిల్లా కౌన్సిల్ ఏకగ్రీవ ఎన్నిక





**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 27, వార్త వేదిక సూర్య :** ఆలేరు పట్టణంలో శనివారం నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కందుల మధు, కార్యదర్శిగా ఉప్పుల శాంతికుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చిప్పలపల్లి నవీన్, సహాయ కార్యదర్శిగా లోకేష్, కోశాధికారిగా జిట్టా గౌతమ్‌తో పాటు 19 మంది నూతన కౌన్సిల్ సభ్యులతో జిల్లా సమితిని ఏర్పాటు చేసినట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందుల మధు, ఉప్పుల శాంతికుమార్ మాట్లాడు తూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఏఐఎస్ఎఫ్ నిర్మాణాన్ని బలోపేతం చేసి, విద్యారంగ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులకు నూతన అధ్యక్ష, కార్యదర్శులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

- తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని యువత కొనసాగించాలి: వక్తలు

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 27, వార్త వేదిక సూర్య :**

భువనగిరి పురపాలక సంఘం 31 వార్డ్ బంజారాహిల్స్ లో తెలంగాణ ఉద్యమ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను బంజారాహిల్స్ 31వ వార్డులో ఘనంగా నిర్వహించారు. బానోత్ సంతోష్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వార్డు పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రజాసేవ, తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్ర, ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, సమాజ అభివృద్ధికి యువత ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ జనరల్ సెక్రటరీ మజర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈకార్యక్రమంలో యాదగిరి, మల్లయ్య, కొండల్ రెడ్డి, బాలు, రాజేశ్వర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, సోమ్లా నాయక్, షఫీఖ్ అహ్మద్, ముత్యాలు, నరసింహ, లక్ష్మీ నరసింహ, భీమా నాయక్, గోవర్ధన్, మహ్మూద్, నరేంద్ర నాయక్, వెంకన్న, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, బానోత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అలాగే యువత



పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జగదీశ్, సంపత్, సాయి, వంశీ, మహేష్ బాబు, భార్గవ్, పందు తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 130 || సోమవారం || సెప్టెంబర్, 28, 2026



# యాదాద్రి భువనగిరి

# కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు, సెప్టెంబర్ 27 ( వార్తా వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్. ఎస్ ఎస్ )రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం లక్ష్మణ్ బాపూజీ 111వ, జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నిజం నిరంకుశ పాలనలో నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొని పేదల పక్షాన నిరంతరం కృషి చేశారన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక నాయకులు బత్తుల యాదగిరి, అశోక్ రవి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో....... స్వాతంత్ర సమరయోధులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి లు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం 1969లో తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేశారని అనే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి , చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పాశికంటి లక్ష్మీ నర్సయ్య, వంగరి యాదగిరి, నల్ల యాదగిరి ,ముసురం కృష్ణయ్య, గుర్రం అంబదాసు, పోచం శ్రీనివాస్, సజ్జనం పాండు ,బండారు వాసు తదితరులు పాల్గొన్నారు. చేనేత సహకార సంఘం పాలకవర్గం ఆధ్వర్యంలో......



ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని చేనేత సహకార పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు వంగరి రాములు, కోశాధికారి పోచం కన్నయ్య, మంచే గోవర్ధన్, పాశికంటి లక్ష్మీ నర్సయ్య, జిల్లా రవీం దర్,మహేశ్వరం వెంకటేశ్వర్లు, వేముల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

**- బిఆర్ఎస్ఎస్. డిమాండ్**



**మోత్కూరు, సెప్టెంబర్ 27 (వార్తా వేదిక సూర్య ):** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం భైరవునిబండలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల కోసం, భూస్వాములు పెత్తందారులకు వ్యతిరేకంగా 16వ, శతాబ్దంలోనే పోరాటాలు తొలి బహుజన విప్లవ వీరుడు పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. రాజకీయ అస్థిరత్వ, ఆర్థిక ,దోపిడీ సామాజిక అణిచివేతల సమయంలో దక్షిణ భారతదేశంలో మొఘల్ సామ్రాజ్యాన్ని విస్తరించి రైతులకు శ్రమజీవులకు చేతి వృత్తిదారులకు అండగా నిలిచారని తెలిపారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా సాగిన గెరిల్లా యుద్ధాలకు ప్రజల మద్దతు నడిచిన సైనిక వ్యూహాలను పాపన్న గౌడ్ ఎన్నో ఎదుర్కొన్నారని చెప్పారు. గోలుకొండ నుండి వేములకొండ వరకు పరిపాలించిన పాపన్న గౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. పాపన్న విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**మోత్కూరు, సెప్టెంబర్ 27 ( వార్తా వేదిక సూర్య);** మండలంలోని దాచారం గ్రామంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 138వ,మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం మండల బిజెపి నాయకులు టీవీల ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యం, సమాజంలో స్ఫూర్తిదాయకంగా కొనసాగుతున్న కార్యక్రమాలు, దేశ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ప్రజలతో పంచుకున్నారని బిజెపి మండల ఇంచార్జ్ గౌరు శ్రీనివాస్ గుప్తా తెలిపారు. దేశ ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, మండల నాయకులు చింతల నర్సిరెడ్డి, లేంల్లెల బాల నర్సయ్య, రవీందర్, అంజయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**- తెలంగాణ సాధనతో పాటు బీసీల అభ్యున్నతికి విశేష కృషి: ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 27,వార్త వేదిక సూర్య :**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, బీసీల అభ్యున్నతి కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజాసేవలో ముందుకు సాగారని తెలిపారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ఆయన.. 1969లో జరిగిన తొలి దశ తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఆదర్శనీయమన్నారు.క్రమశిక్షణ, దీక్ష, దృఢసంకల్పంతో ప్రజా సమస్యల కోసం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, డీఆర్డీవో నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి సుబ్బారెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

**మోత్కూరు , సెప్టెంబర్ 27 ( వార్తా వేదిక సూర్య):** ఆడపిల్ల అంటే సాగనంపే బరువు కాదు.... కడవరకు నిలబడే బాధ్యత అని చాటి చెప్పింది. కన్న కూతురు కంటికి రెప్పల పెంచిన ఆ తల్లి అనంత లోకాలకు వెళ్తుంటే. కుమారుడు లేడనే లోటు ఆ తల్లి ఆత్మశాంతి తెలియకూడదనుకుంది. కన్నీటిని గుండెల్లోనే దిగమింగుతూ సాంప్రదాయ కట్టుబాట్లను దాటి తల్లికి తలకొరివి పెట్టి సాగనంపింది. ఈ హృదయ విషాదకర ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన చర్లపల్లి బుచ్చమ్మ( 65) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు

తన ఏకైక కుమార్తె స్వరూప తల్లికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. కంటి పాపల చూసుకున్న తల్లి ఇక లేరని చేదు నిజాన్ని దిగమింగుతూనే ఆ కూతురు తల్లి అంతిమయాత్రలో ముందు నిలిచింది. సాధారణంగా అంతక్రియల బాధ్యతలను కొడుకులే చూసుకుంటారు కానీ... తనను పెంచి పెద్ద చేసిన ఆ తల్లికి ఆఖరి వీడ్కోలు చెప్పే హక్కు తనకు కూడా ఉందంటూ ఆ కూతురు ముందుకు సాగటం.కళ్ళముందే కదిలే రూపంఆ కూతురు పడిన రోదన చూసి అక్కడున్న బంధువులు గ్రామస్తులు గుండె విసెల రోధించారు. కొడుకులు చేయవలసిన కార్యాన్ని ఒక కూతురుగా ధైర్యంగా నిలబడి చేసి నిరూపించింది అంటూ ఊరంతా ఆమె ప్రేమకు ధైర్యానికి కన్నీటి నివాళు లర్పించింది. తల్లిపై కూతురికి ఉన్న నిజమైన ప్రేమకు అర్థం పట్టిన ఈ ఘటన స్థానికులను త్రీవంగా కలిసి వేసింది.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**రామన్నపేట (వార్త వేదిక సూర్య) సెప్టెంబర్ 27:**

కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను రామన్నపేట మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలు, సమాజ అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, పద్మశాలి సంఘం అధ్యక్షులు ఈడెం శ్రీనివాసరాధా, మాజీ డిసిఎంఎస్ జిల్లా డైరెక్టర్ జెల్లా వెంకటేష్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, కార్యదర్శి నాగభూషణం, పున్న వెంకటేశం, వనం చంద్రశేఖర్, మండల చేనేత సహకారసంఘాల అధ్యక్షుడు పెండం



వేణు, వరం సుధాకర్, వనం కిష్టయ్య, జిల్లా దత్తాత్రి, దొంత నాగరాజు, సూర్య పెల్లి చంద్రమోహన్, గంజి అశోక్, వనం విటల్, రచ్చ దయాకర్, గంజి చంద్రయ్య, పాండు, భవనాబుషి, బోడ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ బొడ్రాయి నిర్మాణం కోసం నూతన కమిటీ

**అడ్డగూడూర్, సెప్టెంబర్ 27 (వార్తా వేదిక సూర్య)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లోని చిర్రగూడూరు గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ చిత్తలూరి సోమనారాయణ, ఉప సర్పంచ్ శీల లింగమల్లు ఆధ్వర్యంలో నూతనంగా బొడ్రాయి ప్రతిష్టాపన కోసం గ్రామ ప్రజల సమక్షంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉండబడిన ప్రతి కులం నుండి ముగ్గురినీ ఎన్నుకున్నారు. గౌడ కులం నుండి చిత్తలూరి రమేష్ గౌడ్ (పెద్ద గౌడు), ఖమ్మం పాటి సోమ సాయిలు గౌడ్ (సారి గౌడ్) కమిటీ మెంబర్లు చిత్తలూరీ చైతన్య గౌడ్,చిత్తలూరీ అశోక్ గౌడ్, ఖమ్మం పాటి పరమేష్ గౌడ్, ఖమ్మం పాటి నాగరాజ్ గౌడ్, చౌగోని యాదగిరి గౌడ్, చౌగోని రాంబాబు గౌడ్, కూటి కంటి సోమన్న గౌడ్, కొండ రాజమల్లు గౌడ్, బండి వెంకన్న గౌడ్,యాదవ కులం నుండి పర్రెపాటి లింగయ్య యాదవ్,శీల కృష్ణ మూర్తి యాదవ్,పర్రెపాటి అవిలే ను యాదవ్, పర్రెపాటి రాములు యాదవ్, శీల అవిలేను యాదవ్, శీల సత్తయ్య యాదవ్, మంటిపెల్లి సోమయ్య యాదవ్,ఉప్పల మల్లేష్ యాదవ్, వల్లందాస్ సైదయ్య, కడియం నాగయ్య, కడియం సోమయ్య,



కడియం రాములు, శ్రీరాముల నారాయణ (పెద్ద మేతరి), దర్శనాల సురేష్ (సారి కోళ్ల మేతరి), శ్రీరాముల ఏసు, దర్శనాల పరిషరాములు, కల్లెట్ల పెల్లి సోమయ్య, పులిమామిడి నరేష్,ముద్దరబోయిన నాగమల్లు,ముద్దరబోయిన సోమయ్య, కేదిరి రాములు, కేదిరి బిక్షం, ఎస్.కె సయ్యద్, వంగరి భాస్కర్, బంధనాదం అంతోని,మాదాను బాలరాజు, పాము శెట్టి రాయప్ప, గడ్డం అంజయ్య, వీరిని కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది. ఈ కమిటీ సభ్యులు బొడ్రాయి ప్రతిష్టాపన జరిగే అంతవరకు పని చేయుదురని తీర్మానించడం జరిగింది.

# గణనాధునికి చందా బహుకరణ చేసిన వాకిటి



**వలిగొండ సెప్టెంబర్ 27 ( వార్తా వేదిక సూర్య ):**

వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ నెలకొల్పిన గణనాధునికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి ఆదివారము 5000 రూపాయల చందాను అందజేశారు అదేవిధంగా ఆవుల స్వామి 2000 రూపాయల చందాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎర్ర సాయి, బుర్ర శ్రీకర్, బత్తిని కర్ణ గౌడ్, గుడిగ మోహన్, వల్లపు ప్రవీణ్, పాక మహేష్, మర్రి నరేష్, వల్లపు శివ ,నూకల ఉదేశ్, జినుకల మహేష్, ముత్యాల గణేష్, మహేష్, సతీష్, శివ, మణిదీప్, మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), సెప్టెంబర్ 27 వార్ధా వేదిక సూర్య :**

లైన్స్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్ ఆధ్వర్యంలో స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం సౌజన్యంతో నేడు ఏరియా ఆసుపత్రిలో అల్పాహారం వితరణ కార్యక్రమం చేపడుతున్నట్లు లైన్స్ క్లబ్ చైర్మన్ రంగా కృష్ణయ్య తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హాజరై ప్రారంభిస్తారని అదేవిధంగా లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె వి ప్రసాద్ తో పాటు ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొంటారని వివరించారు.

# వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు, భువనగిరి రెడ్ క్రాస్ సొసైటీ

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), సెప్టెంబర్ 27 వార్తా వేదిక సూర్య** :జి. స్పర్శ పుట్టినరోజును పురస్కరించుకుని భువనగిరి పట్టణ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని అమ్మ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నిత్యావసర సరుకులు (రాషన్ కిట్లు), కాస్మోటిక్ కిట్లను పంపిణీ చేశారు.లి



ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భువనగిరి టౌన్ కమిటీ ఛైర్మన్ వెల్లంకి పురుషోత్తం రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కమిటీ మెంబర్ ఆర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనేది అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ అని, ఎల్లప్పుడూ మానవతా దృక్పథంతో మానవసేవే పరమావధిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ రోజు ఉప్పల్ వృద్ధాఆశ్రమంలోని వృద్ధులకు రూ. 58 వేల విలువైన రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను 60మంది కి అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.లివిద్య, వైద్యం, మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలో మానవత్వాన్ని పెంపొందించడమే ఇండియన్ రెడ్ క్రాస్ కమిటీ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. యువత ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో భాగస్వాములై సమాజ శ్రేయస్సుకు, సేవా కార్యక్రమాలు చేయుటకు ముందుకు రావాలని, కోరారు ఈ కార్యక్రమంలో జి పరిణీత్ రెడ్డి, జి సుష్మ, జీ స్మాయాన్ , వెల్లంకి నీరజ పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**